పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 | సంచిక : 145 | మంగళవారం 10-3-2026 | పేజీలు 12 | వెల 5/-

## సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన అస్త్రం..

### ఈ వారంలోనే విపక్షాలు నోటీసు



**న్యూఢిల్లీ, మార్చి 9 :మీడియా టుడే**
దేశవ్యాప్తంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో లెక్కకు మిక్కిలిగా ఓటర్లను తొలగిస్తున్నారని, అధికార పక్షానికి అనూకూలంగా వ్యవహారిస్తూ, పారదర్శకతకు పాతరేస్తున్నారని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై విరుచుకుపడుతున్న విపక్షాలు తాజాగా ఆయనపై అభిశంసన అస్త్రం ప్రయోగించేందుకు సిద్ధమవుతున్నాయి. ఇందుకు సంబంధించిన నోటీసు ముసాయిదాను 'ఇండియా' కూటమి నేతలు తయారు చేశారని, రాబోయే రెండు మూడు రోజుల్లో లోక్‌సభ స్పీకర్‌కు కానీ, రాజ్యసభ చైర్మన్‌కు కానీ సమర్పించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. వివాదాస్పద ఎస్ఐఆర్ ప్రక్రియ అనంతరం పెద్దఎత్తున ఓటర్లను తొలగించారంటూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఈనెల 6వ తేదీ నుంచి కోల్‌కతాలో నిరసన సాగిస్తున్నారు. ఎస్ఐఆర్‌తో ఓటర్లను పెద్దఎత్తున తొలగించడంపై చర్చ జరపాలంటూ టీఎంసీ ఎంపీలు ఇప్పటికే పార్లమెంటు ఉభయసభల్లోనూ నోటీసులు ఇచ్చారు. ఈ క్రమంలో సీఈసీపై అభిశంసన తీర్మానం అంశాన్ని 'ఇండియా' కూటమి ఫ్లోర్ లీడర్ల సమావేశంలో టీఎంసీ లోక్‌సభ డిప్యూటీ నేత శతాబ్ది రాయ్ ప్రస్తావించినట్టు చెబుతున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున్ ఖర్గే అధ్యక్షత వహించారు. మమతా బెనర్జీ నిరసనను ఈ సందర్భంగా శతాబ్ది రాయ్ ప్రస్తావిస్తూ సీఈసీపై విపక్షాలు తదుపరి చర్య చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పినట్టు తెలుస్తోంది. ఇందుకు కాంగ్రెస్ సానుకూలంగా స్పందించినట్టు చెబుతున్నారు. జ్ఞానేశ్ కుమార్‌పై విపక్షాలు అభిశంసన తీర్మానం ప్రవేశపెడితే మద్దతిస్తామని ఇటీవల ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మమతా బెనర్జీ కూడా స్పష్టం చేశారు.

**సీఈసీని అభిశంసించాలంటే...**
కాగా, సీఈసీపై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాలంటే లోక్‌సభలో 100 మంది ఎంపీలు, రాజ్యసభలో 50 మంది ఎంపీలు సంతకాలు చేయాలి. ఉభయసభల్లో ఎక్కడైనా తీర్మానాన్ని ప్రవేశపెట్టవచ్చు. సీఈసీ అభిశంసన విషయంలో సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీల అభిశంసనకు అనుసరించే పద్ధతినే పాటిస్తారు. అభిశంసన తీర్మానాన్ని లోక్‌సభ స్పీకర్ కానీ, రాజ్యసభ చైర్మన్ కానీ తొలుత పరిశీలిస్తారు. ఆరోపణలపై విచారణకు త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేస్తారు. ఆరోపణలను నిజమని కమిటీ నిర్ధారిస్తే అభిశంసన తీర్మానంపై ఉభయ సభల్లో ఓటింగ్ జరుపుతారు. ఓటింగ్‌కు హాజరయ్యే ఎంపీలలో మూడింట రెండు వంతుల మంది తీర్మానాన్ని బలపరచాలి. తీర్మానం ఆమోదం పొందితే సీఈసీని పదవి నుంచి తొలగిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేస్తారు.

## పేదల ఇళ్లు కూల్చడం ప్రభుత్వ ఉద్దేశం కాదు

**నాలాలు, చెరువుల ఆక్రమణలతో ఇబ్బందులు**
**వాటిని తొలగించేందుకే పునరుద్ధరణ పనులు**
**మూసీ ప్రక్షాళన అడ్డుకుంటే నగరానికి అన్యాయం**
**అధికారులను ఏ, బీ, సీ క్యాటగిరీలుగా పెట్టుకున్నా**
**దానికి అనుగుణంగానే పోస్టింగులు ఇస్తున్నా**
**పోలీసింగ్‌లో మానవీయ కోణం పెరగాలి.. పోలీసు అధికారుల రిట్రీట్ కార్యక్రమంలో రేవంత్**

**హైదరాబాద్ సిటీ, మార్చి 9 మీడియా టుడే**
"పేదల ఇళ్లు కూలగొట్టడం మా ప్రభుత్వ ఉద్దేశం కాదు. చెరువులు, నాలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. దాంతో, వర్షం వస్తే ఇళ్లలోకి నీళ్లు వస్తున్నాయి. నిత్యావసరాలు పాడై ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఈ సమస్యలు తొలగించేందుకే చెరువులు, నాలాల పునరుద్ధరణ చేపడుతున్నాం. ఇందుకు సహకరించాలి. చెరువులు, నాలాలు ఆక్రమించుకున్న పెద్దలు, మిత్రులు, శ్రేయోభిషులు కూడా సహకరిస్తే బాగుంటుంది" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కూకట్‌పల్లి నియోజకవర్గంలో రూ.20 కోట్లతో హైడ్రా అభివృద్ధి చేసిన నల్ల చెరువును సోమవారం ఆయన ప్రారంభించారు. చెరువు వద్ద గంగకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. పునరుద్ధరించిన చెరువుల వద్ద మహిళా స్వయంసహాయక సంఘాలకు స్టాల్స్ కేటాయిస్తున్నామని, వాకింగ్‌కు వచ్చేవారు నిత్యావసరాలు కొనుక్కెళ్లే అవకాశం ఉంటుందన్నారు.

**మూసీని అభివృద్ధి చేసుకోవద్దా!?**
"అహ్మదాబాద్‌లో సబర్మతి, ఢిల్లీలో యమున, ఉత్తరప్రదేశ్‌లో గంగ నదులను అభివృద్ధి చేసుకున్నారు. మూసీని మనం ఎందుకు అభివృద్ధి చేసుకోకూడదు!? మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ ఎందుకు చేసుకోకూడదో ప్రజలు ఆలోచించాలి. నదీ ప్రక్షాళనను అడ్డుకుంటే నగరానికి అన్యాయం చేసినట్టవుతుంది" అని సీఎం స్పష్టంచేశారు. దేశంలోని అన్ని ప్రధాన నగరాలు ఏదో ఓ సమస్యతో బాధపడుతున్నాయని, మన హైదరాబాద్ ఎంతో సురక్షిత నగరమని, దీన్ని మరింత పర్యావరణహితంగా మార్చేందుకు సహకరించాలని కోరారు. "ఢిల్లీలో కాలుష్యం తీవ్రంగా పెరిగి నివసించలేని దుస్థితి నెలకొంది. పాఠశాలలు, ప్రభు త్వ కార్యాలయాలు, చివరకు పార్లమెంట్‌కూ సెలవులిచ్చే పరిస్థితి వచ్చింది. ప్రధాని, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు వంటివి ఉన్న దేశ రాజధానిలో ముందుచూపు లేకపోవడం వల్లే ఈ దుస్థితి. ముంబైలో వాన పడితే ముంపు. బెంగళూరులో ట్రాఫిక్ సమస్య. చెన్నైలో




అపార్ట్‌మెంట్లలోకి వరద నీరు వస్తోంది. కానీ, తెలంగాణలో కోర్ అర్బన్ రీజియన్ వరకు 3 కార్పొరేషన్లు ఏర్పాటు చేశాం. ఆ నగరాల్లా కాకుండా.. భవిష్యత్ తరాలకు ఇబ్బంది లేకుం డా కోర్ పరిధిలో చెరువులు, నాలాల పునరుద్ధరణ, పార్కులు, క్రీడా మైదానాల అభివృద్ధి, రోడ్ల నిర్మాణం తో హైదరాబాద్‌ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్దాం" అని సీఎం పిలుపునిచ్చారు. మూసీ అభివృద్ధి, రోడ్ల విస్తరణ, వంతెనల నిర్మాణ క్రమంలో ఆ స్తులు కోల్పోయే వారికి పరిహారం ఇస్తామని, ఇళ్లు కో ల్పోయే వారికి నివాసాలు కేటాయిస్తామని చెప్పారు.

**మీ రుణం తీర్చుకుంటా..**
"రాజకీయంగా కష్టకాలంలో ఉన్నప్పుడు నాకు మీరు సహకరించారు. ఎంపీగా గెలిపించి ఢిల్లీకి పంపారు. ఇప్పుడు సీఎంగా ఉన్నా. మీ రుణం తీసుకోవాల్సిన బాధ్యత నాది. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలోని ప్రతి కాలనీ, బస్తీ అభివృద్ధికి కృషి చేస్తా. పని చేయడానికి, నిధులివ్వడానికి సిద్ధంగా ఉన్నా. పని చేయించుకోకపోతే మీదే తప్పు. రాజకీయాలకతీతంగా అవసరమైన నిధులు మంజూరు చేస్తా" అని రేవంత్ హామీఇచ్చారు. 'హైడ్రా ప్రారంభించినప్పుడు నాపై తీవ్ర విమర్శలు చేశారు. నా ఆలోచనలు, సంకల్పంలో దురుద్దేశాలు లేవు. నల్లచెరువు అభివృద్ధి చూశాక.. గతంలో నాకు పద్ద తిట్లను ఆశీర్వాదాలుగా భావిస్తున్నా" అని అన్నారు. ఉపాధి కోసం జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చేవారు ఉండేందుకు ప్రభుత్వ భూములు, చెరువుల పక్కన గుడిసెలు నిర్మించుకున్నారని, అభివృద్ధి కోసం వాటిని తొలగించినప్పుడు కొందరు పేదలకు నష్టం, ఇంకొందరికి దు:ఖం కలగొచ్చని, వారిలో అర్హులకు రెండు పడకల ఇళ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

## విద్యుదాఘాతంతో ముగ్గురి మృతి

**దండేపల్లి, పరిగి, మార్చి 9 మీడియా టుడే**
విద్యుదాఘా తం మూడు కుటుంబాల్లో విషాదం నిం పింది. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం మేదరిపేటలోని హరిహర ట్రేడర్స్‌లో చందనగిరి నాగరాజు(35) వాహన డ్రైవర్‌గా, మదాపూర్‌కి చెందిన చల్ల లక్ష్మీనారాయణ (45) హమాలీగా పని చేస్తున్నారు. సోమవారం ఎదురుగా ఉన్న పెట్రోల్ బంకు యజమాని వారిన అక్కడున్న ఐరన్ స్టాండ్‌ను తన ఇంటికి చేర్చాలని కోరాడు. వారు దానిని బంకు నుంచి తరలిస్తుండగా 11కేవీ విద్యుత్ తీగలకు తగలడంతో మంటలు చెలరేగాయి.

**ఢిల్లీ మద్యం స్కాం రౌజ్ ఎవెన్యూ**

## కోర్టు వ్యాఖ్యలపై స్టే

**మనీలాండరింగ్ కేసు విచారణ వాయిదా వేయాలి**
**ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణ ఆదేశాలు**

న్యూఢిల్లీ, మార్చి 9 మీడియా టుడే
ఢిల్లీ మద్యం కేసులో మొత్తం 23 మంది నిందితులను డిశ్చార్జి చేస్తూ సీబీఐ, దాని దర్యాప్తు అధికారిపై రౌజ్ అవెన్యూ కోర్టు చేసిన వ్యతిరేక వ్యాఖ్యలపై ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది. కింది కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా సీబీఐ దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌పై తాము నిర్ణయించే వరకూ ఈ అంశానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసు విచారణను వాయిదా వేయాలని నిర్దేశించింది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ స్వర్ణ కాంత శర్మ ప్రకటించారు. సీబీఐ రివిజన్ పిటిషన్‌కు సమాధానాలు పంపాల్సిందిగా ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియా, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితతోపాటు 23 మంది నిందితులకు ఆమె నోటీసులు జారీ చేశారు. కేసు విచారణను వచ్చే వారానికి వాయిదా వేశారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు నుంచి కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, కవిత తదితరులను డిశ్చార్జి చేస్తూ ఫిబ్రవరి 27న రౌజ్ ఎవెన్యూ కోర్టు న్యాయాధికారి జితేందర్ సింగ్ 598 పేజీల తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సీబీఐ దర్యాప్తుపైనా.. దర్యాప్తు అధికారిపైనా తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దర్యాప్తు మొత్తం తప్పుల తడక, లోపాలమయమని, కనీసం ప్రాథమిక సాక్ష్యాధారాలనూ సీబీఐ చూపలేకపోయిందని కడిగి పారేసింది. ఇలాంటి కేసును అల్లినందుకు దర్యాప్తు అధికారిపై కేసు నమోదు చేయాలని వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలోనే, తీర్పుపై సీబీఐ హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలు చేసింది. ఈ కేసు సోమవారం ఢిల్లీ హైకోర్టులో విచారణకు వచ్చింది.




## భూములు ఆక్రమిస్తే జైలుకు

**పైసా ఖర్చు లేకుండా మీ భూమి మీ చేతికి.. దీనికోసమే రాజముద్రతో పాస్ పుస్తకాలు: సీఎం**
**క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ తెచ్చాం**
**రానున్న రోజుల్లో గూగుల్‌తో నేరుగా భూమి వద్దకు**
**సీమలోని ప్రతి ఎకరాకూ నీరందించడమే లక్ష్యం**
**నంద్యాల జిల్లా కొత్తబురుజులో సీఎం ప్రకటన**
**'మీ భూమి – మీ హక్కు'లో రాజముద్రతో పాసుపుస్తకాల పంపిణీ**



**నంద్యాల, మార్చి 9 మీడియా టుడే**
రాష్ట్రంలో భూములను ఆక్రమిస్తే జైలుకు పంపుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు హెచ్చరించారు. ఎంత పెద్దవాళ్లనైనా ఈ విషయంలో వదిలే ప్రసక్తి లేదని, అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేసి శాశ్వతంగా జైలులో ఉంచుతామని స్పష్టం చేశారు. నంద్యాల జిల్లా డోన్ నియోజకవర్గం కొత్తబురుజు గ్రామంలో సోమవారం జరిగిన 'మీ భూమి – మీ హక్కు' గ్రామ సభలో ఆయన పాల్గొన్నారు. రైతులకు స్వయంగా పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం వారితో ముఖాముఖి నిర్వహించారు. కొత్త పట్టాదారు పాసు పుస్తకాల్లో వివరాలు సక్రమంగా ఉన్నాయా? లేదా? అని అడిగి తెలుసుకున్నారు. భూములను తారుమారు చేయడానికి వీలులేకుండా క్యూఆర్ కోడ్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీతో ప్రభుత్వ రాజముద్రతో పాసు పుస్తకాలను అందిస్తున్నామన్నారు. గత ప్రభు త్వం రెవెన్యూ వ్యవస్థను అస్తవ్యస్తం చేసిందని మం డిపడ్డారు. గత ప్రభుత్వంలో డోన్‌కు చెందిన మం త్రిగా ఉన్న వ్యక్తి సాధారణ రైతు భూమిని తన అనుచరులకు కట్టబెట్టేశారని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.95 కోట్ల ఎకరాలను 22ఏలో పెట్టడమే కాకుండా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి ప్రైవేట్ భూములపై నాడు అజమాయిషీ చేశారని, వాటిని సొంత వాళ్లకు కట్టబెట్టారన్నారు. తాము అధికారంలో కి వచ్చిన తర్వాత ఆ యాక్ట్‌ను రద్దు చేశామని గుర్తుచేశారు. వారు చేసిన ఆ ఒక్క దుర్మార్గాన్ని సరిదిద్దడానికే తనకు 20 నెలల సమయం పట్టిందన్నారు. తా ము అందించే పాసు పుస్తకాలను ఎవరూ ట్యాంపరిం గ్ చేయలేరని, తహసీల్దార్లు, వీఆర్వోలు ఒకవేళ తప్పు చేస్తే బ్లాక్ చెయిన్ టెక్నాలజీ వెంటనే పట్టేస్తుందని తెలిపారు. సర్వే రాళ్లపై జగన్ ఫొటోలు ముద్రించడం కోసం నాడు రూ.750 కోట్లు ఖర్చు చేశారని మండిపడ్డారు. జనాభా తగ్గుతున్న నేపథ్యంలో 'ఒకరు వద్దు.. ఇద్దరు ఓకే.. ముగ్గురు ముద్దు' అనే నినాదంతో ముందుకెళ్లాలని ప్రజలకు సీఎం సూచించారు. "ఒక్క పైసా ఖర్చు లేకుండా మీ భూమి మీకు అప్పగించడం నా బాధ్యత. అన్నారు.



# సైబర్ నేరాలు, డ్రగ్స్, షీటీంరోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



**మీడియా టుడే గరిడేపల్లి )**
ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు, గరిడేపల్లి ఎస్సై చలికంటి నరేష్ ,మండల కేంద్రం లోని గడ్డి పల్లి ఆదర్శ పాఠశాల, కళాశాల లో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలపైన, పోలీసు కళాభృందంతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఎస్సై చలికంటి నరేష్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ కే నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్, డ్రగ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి స్కూల్ కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతాఎటిఎం కార్డ్ వివరాలు, ఓటీపీ,వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు.సైబర్ మోసాలపై1930టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగేవేధింపులపై 100కుసమాచారం ఇవ్వాలని తెలిపినారు. లిఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కి సమాచారం ఇవ్వండి. విద్యార్థినిలు అందరూ క్రమశిక్షణ కలిగి, తల్లిదండ్రులను గురువులను గౌరవించి, ఉన్నత విద్యను అభ్యసించి మీ యొక్క లక్ష్యాలను చేరుకోవాలని తెలిపినారు. ఆకతాయిలు ఎవరైనా అల్లరి పెట్టినట్లయితే వేధించినట్లయితే షీ టీం కి సమాచారం ఇవ్వండి.మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయి అని తెలిపారువ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డీపీ లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని, (ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్) కార్యక్రమంలో భాగంగా తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో అవగాహన కల్పించారు కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె. ప్రసన్న కుమారి, వైస్ ప్రిన్సిపల్ సతీష్, హెడ్ కానిస్టేబుల్ సైదమ్మ కానిస్టేబుల్ రవీందర్, ప్రశాంత్, హోమ్ గార్డ్ మురళి చారి, శేఖర్ కళాబృందం ఇంచార్జి యల్లన్న ,సభ్యులు గోపయ్య, చారి,కృష్ణ,గురులింగం, నాగార్జున విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆక్రమిత ప్రభుత్వ భూములు స్వాధీనం చేసుకుని పేదలకు పంచుతాం

**-హెల్త్ సెంటర్, వీవో భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి భూమిపూజ**



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 09 :**
ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచుతామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం తిమ్మాపూర్ లో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం,మహిళా సంఘ భవన నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్థానికులు కొందరు తిమ్మాపూర్ లో పలు చోట్ల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైనట్టుగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ దృష్టికి తీసుకు వచ్చినప్పుడు ఆయన పైవిధంగా స్పందించారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతుంటే చూస్తూ ఉర్కోబోమని ఆయన స్పష్టం చేశారు. తిమ్మాపూర్ లో సర్వేలు జరిపించి ఆక్రమణలకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ దిశగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. భూమి లేని నిరుపేదలకు ఆ స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. నిర్మాణం పనులు చేపట్టనున్న ఆరోగ్య ఉప కేంద్రం స్థలం వద్ద నీరు నిలవకుండా కాలువ ద్వారా మళ్లించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. వీవో భవన నిర్మాణాన్ని మే మాసాంతానికల్లా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా నీటి సౌకర్యం కోసం వీవో భవనం వద్ద బోరు వెల్ వేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాల వల్ల ఇప్పటికే ఎంతో మంది మహిళలు పారిశ్రామివేత్తలుగా ఎదిగారని ఆయన చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళా సంఘాలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు పర్యాయాలు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని, ఇప్పటి వరకు తిమ్మాపూర్ గ్రామానికి 47 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, మలి,తుది విడుతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.ఈ కార్యక్రమాల్లో తిమ్మాపూర్ తహశీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి మల్హోత్ర, ఎంపీవో ప్రదీప్, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ పైడిపల్లి అంజిబాబు, మండల వైద్యాధికారి డాక్టర్ ప్రసిల్లా, డాక్టర్ పుల్లారావు, పశు వైద్యాధికారి డాక్టర్ టి.మౌనిక, పంచాయతీరాజ్ ఏఈ స్నేహజ్యోతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీగిరి రంగారావు, పార్టీ నాయకులు పోలు రాము,రమేశ్, చింతిరెడ్డి లక్ష్మారెడ్డి, ముప్పిడి సంపత్ రెడ్డి, నగునూరి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి చింతకింది చంద్రశేఖర్, వార్డు సభ్యులు చిలుకూరి రాజు, నగునూరి రజిత, బొర్ర వంశీ, పోతరాజుల స్వప్న, దేవేందర్, తమ్మనవేణి నర్సయ్య, మాతంగి అంజయ్య,జక్కని నవ్య,సతీష్.మల్లమ్మ,వీవోఏలు నగునూరి మంజుల, ఓరుగంటి శారదరెడ్డి, ఎండీ బిస్మిల్లా తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి

**అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: మార్చ్ 09**
ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను డిఆర్ఓ (ఇంఛార్జి) చంద్రావతి లతో కలిసి అదనపు కలెక్టర్ (99) దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హౌజింగ్ డిపార్టుమెంట్ కు అధిక సంఖ్యలో (33) దరఖాస్తులు వచ్చాయని అన్నారు. ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని ఆయన సూచించారు. తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా



అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెను వెంటనే నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడలో వేస్టేజ్ స్టోర్ ప్రారంభం

**నాణ్యమైన ఉత్పత్తులతోనే ఆరోగ్యం- కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి**



**కోదాడ, మార్చి 09 (మీడియా టుడే)-:**
ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే ఉత్పత్తులు కోదాడ ప్రజలకు అందుబాటులోకి రావడం అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని కోమరబండ వై జంక్షన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన వెస్టేజ్ స్టోర్ ను డీఎస్పీ శ్రీనివాసరెడ్డి తో కలిసి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్టోర్‌లోని వివిధ రకాల ఉత్పత్తులను పరిశీలించి మాట్లాడారు. వ్యవసాయానికి సంబంధించిన నాణ్యమైన సేంద్రీయ ఉత్పత్తులు, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు, నిత్యవసరాలు ఒకే చోట లభించడం అన్ని వర్గాల ప్రజలకు ఎంతో ప్రయోజన కరమని పేర్కొన్నారు.పట్టణ ప్రజలకు నాణ్యమైన మరియు హెల్త్ కేర్ ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా ఈ స్టోర్ ఏర్పాటు చేశామని, గుండె ఆరోగ్యానికి తోడ్పడే కొలెస్ట్రాల్ రహిత వస్తువులు ఇక్కడ అందుబాటులో ఉంటాయనినిర్వాహకులు ఆడెపు కృష్ణవేణి, మల్లికార్జున్ ఎమ్మెల్యేకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే, డిఎస్పి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లేశ్వరి లను శాలువా పూల బొకేతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆడెపు కృష్ణవేణి, మల్లికార్జున్, ఆడెపు సైదులు టీం సభ్యులు ,రూరల్ ఎస్సై గోపాల్ రెడ్డి, పేర బోయినగోపి, పిడమర్తి గాంధీ, మామిడి గోపి,పూర్ణ, శ్రీనివాసరావు, మామిడి వెంకటేశ్వర్లు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు..

# ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

**ఉద్యమ పోరాటాల వలనే ఎస్సీ వర్గీకరణ సాధించాం**

**ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ.**




**జగిత్యాల మీడియా టుడే-మార్చ్ 9**
ఎస్సీ వర్గీకరణ పోరాటంలో భాగంగా తమపై నమోదైన కేసు విచారణ నిమిత్తం ఎమ్మార్పీఎస్ నాయకులు న్యాయవాది బిరుదుల లక్ష్మణ్ తో కలిసి జగిత్యాల కోర్టుకు హాజరయ్యారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, గతంలో మల్యాల ఎక్స్ రోడ్ వద్ద నిర్వహించిన రహదారి దిగ్బంధనంపై మల్యాల పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ కేసులో ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల సాయిలు, నక్క సతీష్, సోమవారం కోర్టు విచారణకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్‌సీనియర్ నాయకులు నక్క సతీష్ మాట్లాడుతూ ,పోరాటా లతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ నాయకులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని నక్క సతీష్ డిమాండ్ చేశారు.

# సిసి రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ బాలస్వామి యాదవ్



**వలిగొండ మార్చి 9 మీడియా టుడే**
మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామంలో పహిల్వాన్ పూర్ మైయిన్ రోడ్డు నుండి పెద్దబావి వరకు మరియు రెడ్లరేపాక గ్రామం మర్లపహాడ్ లో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సుమారుగా 15 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు మంజూరైన పనులను కొబ్బరికాయ కొట్టి సర్పంచ్ దేశ బోయిన బాలస్వామి యాదవ్ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,వార్డు మెంబర్ కందుల శివ,జువ్వగాని మధు,మొహమ్మద్ జాని, బద్దం నరసింహ, పొన్నం సాయి గౌడ్,గూడూరు కిషన్ రెడ్డి,కారో బార్ కందుల లింగస్వామి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులు కలెక్టర్కు వినతి పత్రం



**వలిగొండ మార్చి 9 మీడియా టుడే**
సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి కి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకాలను గుర్తించాలని,మలిదశ ఉద్యమకారులకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సంగిశెట్టి క్రిస్టఫర్,జనార్ధన్,గడ్డమీది పరశురాములు,కొత్తకొండ నరేందర్,మందడి రవీందర్ రెడ్డి,చిందం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లివడి కేంద్రాలు ఏర్పాటు

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా: మార్చ్ 09**
అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలో బాలింతలు తమ శిశువులకు సౌకర్యవంతంగా పాలు ఇవ్వడానికి ఏర్పాటు చేసిన "తల్లివడి కేంద్రాలు / మహిళా కియోస్కులు" సోమవారం ప్రారంభించారు.జిల్లాలోని మేడ్చల్ బస్ స్టాండ్, మల్కాజిగిరి రైల్వే స్టేషన్ మరియు నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ఈ తల్లివడి కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజా ప్రదేశాలలో బాలింతలు తమ శిశువులకు గోప్యతతో మరియు సౌకర్యవంతంగా పాలు ఇవ్వడానికి ఈ కేంద్రాలు ఉపయోగపడనున్నాయి. మేడ్చల్ బస్ స్టాండ్ వద్ద అదనపు కలెక్టర్,మల్కాజిగిరి రైల్వే స్టేషన్ వద్ద డీఎల్ఎస్ఎ సెక్రటరీ,నాగోల్ మెట్రో స్టేషన్ వద్ద ఎస్ సి పి సి ఆర్ సభ్యులుఈ తల్లివడి కేంద్రాలను ప్రారంభించారు.మహిళలు మరియు శిశువుల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కేంద్రాల ద్వారా బాలింతలు మరియు చిన్నపిల్లల తల్లులకు ఎంతో ఉపయోగకరమైన సదుపాయం అందుబాటులోకి వచ్చిందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో డి డబ్ల్యు ఓ సంబంధిత అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా మహిళా సంక్షేమ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ మహిళ బాపు బొమ్మ అవార్డు దకించుకున్న మంగమ్మ




**నడిగూడెం మార్చి 09 (మీడియా టుడే)-:**
అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా తెలంగాణ పర్యాటక శాఖ సహకారం తో దివ్యవాణి క్రియేషన్స్ వారి ఆధ్వర్యంలో దివ్య వాణి నేతృత్వంలో ఆదివారం సాయంత్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని దాస్ల హోటల్ ఏర్పాటు చేసిన విశ్వ మహిళ బాపు బొమ్మ 2026 పురస్కారం నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి మందుల మంగమ్మ ను వరించింది. ఈ కార్యక్రమాన్నికి ముఖ్యఅధితిగా హాజరైన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆమె ను శాలువ, బాపు బొమ్మ మెమొంటో తో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పేదరికం లో పుట్టి మొక్కవోని దీక్షతో ఏక కాలంలో ఐదు ఉద్యోగాలు సాధించడం హర్షనీయం, ఎందరికో ఆదర్శం అన్నారు.అనంతరం దివ్యవాణి 5 వేల రూపాయలు కానుక అందించారు. ఈ కార్యక్రమం లో మెగాస్టార్ చెల్లలు, కృష్ణంరాజు, సతీమణి, టీవీ యాంకర్స్, ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజా వాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ శాఖల వారీగా సమీక్ష

### -జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 09 :**
ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, శాఖల వారీగా సమీక్షించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. అధికారులు ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ వెను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.వారి పరిధిలో లేని దరఖాస్తులను మరో శాఖకు బదిలీ చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల పెండింగ్ అంశాన్ని సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి సోమవారం 352 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణిలో వృద్ధులు, దివ్యాంగులు కూర్చున్న చోటకే వెళ్లి జిల్లా కలెక్టర్ వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, లక్ష్మి కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభం

### గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు కీలకమైన టీకా: డా.బి. సాంబశివరావు




**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 09,మీడియా టుడే**
వరంగల్,జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెచ్‌పీవీ (న్యూం) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సోమవారం వరంగల్ ప్రభుత్వ సీకేఎం ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. సాంబశివరావు, సీకేఎం హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ లక్ష్మీదేవి ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ, హెచ్‌పీవీ వ్యాక్సిన్ 14 సంవత్సరాల పైబడిన మరియు 15 సంవత్సరాల లోపు వయస్సు గల బాలికలకు ఇవ్వబడుతుందని తెలిపారు.ఈ వ్యాక్సిన్ గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను నివారించడంలో ముఖ్యపాత్ర పోషిస...

# పేద కుటుంబం నుంచి కళారంగంలోకి ఎదిగిన "పల్లె రాములు"

### పల్లె నుంచి సోషల్ మీడియా వరకు పల్లె రాముల ప్రయాణం

### వ్యంగ్య హాస్యంతో ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చిన కళాకారుడు







**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 09,మీడియా టుడే.**
వరంగల్ జిల్లా, నర్సంపేట మండలం: చంద్రయ్యపల్లి గ్రామానికి చెందిన ఉప్పుల రాములు ప్రజలకు "పల్లె రాములు"గా పరిచయం. తండ్రి ఉప్పుల చేరాలు. పేద కుటుంబంలో జన్మించిన ఆయన చిన్ననాటి నుంచే ఎన్నో కష్టాలు చూసి పెరిగారు. కుటుంబ పరిస్థితుల కారణంగా చదువుతో పాటు వ్యవసాయం చేస్తూ జీవితాన్ని ముందుకు నడిపించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటూనే కళలపై ఆసక్తి పెంచుకున్నారు. చిన్నప్పటి నుంచే హాస్యం, నాటకాలపై మక్కువ చూపుతూ గ్రామస్థుల మధ్య చిన్న చిన్న ప్రదర్శనలు ఇస్తూ కళారంగంలో అడుగులు వేశారు.

**కళలపై మక్కువతో సోషల్ మీడియా వేదికగా ప్రయాణం..**
కళలపై ఉన్న ఆసక్తితో పల్లె రాములు సోషల్ మీడియాను వేదికగా ఎంచుకున్నారు. సుమారు 14 సంవత్సరాలుగా సోషల్ మీడియా ద్వారా ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తున్నారు. గ్రామాల్లో జరుగుతున్న సమస్యలు, పేద ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సామాజిక అన్యాయాలను తనదైన శైలిలో వీడియోల రూపంలో ప్రజలకు చూపిస్తూ చైతన్యం కలిగిస్తున్నారు. ఈ ప్రయాణంలో తల్లిదండ్రులు, గురువులు, స్నేహితుల ప్రోత్సాహం తనకు పెద్ద బలం అని ఆయన చెబుతుంటారు.

**తెలంగాణ యాసలో వ్యంగ్య హాస్యంతో ప్రత్యేక గుర్తింపు...**
పల్లె రాములు రూపొందించే వీడియోల ప్రత్యేకత తెలంగాణ యాసలో ఉండటం. పల్లెల్లోని జీవన విధానం, సంప్రదాయాలు, గ్రామీణ జీవితం, సామాజిక సమస్యలను అద్దం పట్టేలా ఆయన వీడియోలు ఉంటాయి. హాస్యాన్ని ప్రధానంగా తీసుకుని వ్యంగ్యంగా సమాజంలోని సమస్యలను చూపించడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. ప్రజలను నవ్విస్తూ ఆలోచింపజేసే విధంగా వీడియోలు రూపొందించడం వల్ల ఆయనకు ప్రత్యేక గుర్తింపు వచ్చింది.

**నాలుగు వేలకుపైగా షార్ట్ ఫిల్మ్స్‌తో ప్రజల్లో చైతన్యం...**
ఇప్పటివరకు పల్లె రాములు సుమారు నాలుగు వేలకుపైగా షార్ట్ ఫిల్మ్స్ రూపొందించారు. గ్రామీణ జీవన విధానం, సంప్రదాయాలు, సామాజిక సమస్యలను ప్రజలకు చేరువ చేయడంలో ఆయన వీడియోలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. సోషల్ మీడియాలో ఆయన రూపొందించిన వీడియోలకు మంచి ఆదరణ లభిస్తోంది.

**ప్రజల పక్షాన నిలబడే కళాకారుడు...**
సోషల్ మీడియా ద్వారా పల్లె రాములు ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వీడియోల రూపంలో చూపిస్తూ ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ప్రజల పక్షాన నిలుస్తున్నారు. కళను సామాజిక బాధ్యతతో మిళితం చేసి సమాజానికి సేవ చేస్తున్నారు.

**కరోనా సమయంలో సేవా కార్యక్రమాలు...**
కరోనా మహమ్మారి సమయంలో పల్లె రాములు సేవా కార్యక్రమాలతో ముందుండి పనిచేశారు. పేదలు, అనాథ పిల్లలు, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు విరాళాలు సేకరించి అందించారు. ఆహారం, మందులు అందిస్తూ అనేక కుటుంబాలకు తోడ్పాటునిచ్చారు.

**కాకతీయ కళాపురస్కారం అందుకున్న పల్లె రాములు..**
ప్రజల సమస్యలను తనదైన శైలిలో ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ సమాజంలో చైతన్యం కలిగిస్తున్నందుకు పల్లె రాములకు 2023 మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక గౌరవం లభించింది. రాష్ట్ర మంత్రి తన్నీరు హరీశ్ రావు చేతుల మీదుగా ఆయన "కాకతీయ కళాపురస్కారం" అందుకున్నారు.

**రాష్ట్ర స్థాయి ఉత్తమ హాస్యనటుడు పురస్కారం....**
కళారంగంలో తనదైన శైలితో ప్రత్యేక గుర్తింపు పొందిన పల్లె రాములకు రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారాల్లో భాగంగా "ఉత్తమ హాస్యనటుడు" అవార్డు దక్కింది. శ్రీ వివేకానంద సేవా సమితి నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉగాది పురస్కారాల ప్రదానోత్సవంలో ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు.

**అభిమానుల ప్రేమే నా బలం..**
ఈ సందర్భంగా పల్లె రాములుమాట్లాడుతూ, తనకు వచ్చిన గౌరవాలకు ప్రధాన కారణం ప్రేక్షకుల ప్రేమేనని తెలిపారు. అభిమానుల ప్రోత్సాహమే తనకు ప్రేరణగా నిలుస్తోందని చెప్పారు. భవిష్యత్తులో కూడా ప్రజలను నవ్విస్తూ సమాజానికి ఉపయోగపడే మంచి సందేశాలతో వీడియోలు రూపొందిస్తానని తెలిపారు.

# మంజూరైన దళిత బంధు నిధులు వెంటనే విడుదల చేయాలి

### - కలెక్టర్‌కు వినతి





**ఖమ్మం న్యూస్:**
ఖమ్మం: గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2023లో ఖమ్మం నియోజకవర్గంలో మంజూరు చేసిన దళిత బంధు పథకం కింద ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున నిధులను తక్షణమే విడుదల చేయాలని కోరుతూ కలెక్టర్ గారికి దరఖాస్తు సమర్పించారు. ఎన్నికల కోడ్ సమీపించడం వల్ల అప్పట్లో మంజూరైన దళిత బంధు నిలిచిపోయిందని తెలిపారు. ప్రస్తుతం సుమారు 150 దళిత కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాయని గుర్తు చేశారు. ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో ఇలాంటి పరిస్థితి రావడం చాలా బాధాకరమని అన్నారు. జిల్లాలో దళిత ఉపముఖ్యమంత్రి ఉన్నప్పటికీ దళితుల పట్ల నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా పరిపాలనలో దళితులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన 150 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల చొప్పున ఎస్సీ కార్పొరేషన్‌లో ఉన్న నిధులను ఈ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ 150 మంది లబ్ధిదారుల జాబితాలో ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో పనిచేస్తున్న దళిత కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్నారని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దళిత బంధు నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ ఆరెంపుల వీరభద్రం జై భీమ్ నారమళ్ళ పై విధంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నెమలి కిషోర్, మాతంగి అనిల్, కోడి రెక్కల ఫ్రాన్సిస్, గండమల సంగయ్య, కుమ్మరి వెంకటేశ్వర్లు, బాసిపొంగు వెంకటేశ్వర్లు, సిలుమూరు కోటి, ఎడెల్లి బిక్షం, రవి తదితరులు పాల్గొన్నారు.

# సొంత నియోజకవర్గ కేంద్రం హుస్నాబాద్‌లో 5 కె రన్ ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 09 :**
హుస్నాబాద్ 5 కె రన్ లో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్ లు,ఇతర ముఖ్య నేతలు, అధికారులు, భారీగా పాల్గొన్న విద్యార్థులు , పట్టణ ప్రజలనుద్దేశించి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా మార్చి 6 నుండి జూన్ 12 వరకు కార్యక్రమాలు చేస్తుంది.ఈరోజు 5 కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించింది. మనం అనారోగ్యానికి గురి కాకుండా మనం నివసించే ప్రాంతాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.గ్రామ పంచాయతీ,నగర పాలక ప్రజా ప్రతినిధులు ఇందులో భాగస్వాయమై ప్రజలను చైతన్యపరచాలిఅనేక అవగాహన కార్యక్రమాలు చేపట్టడానికి హుస్నాబాద్ మున్సిపాలిటీ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది.హుస్నాబాద్ స్వచ్ఛత కార్యక్రమంలో పాలకవర్గం తీసుకున్న ఏ కార్యక్రమంలో అయినా ప్రజలంతా పాల్గొనాలిమీరు నివసిస్తున్న ప్రాంతాలు , వార్డుల్లో పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, ఉదయం లేవగానే శారీరక వ్యాయామం చేయాలిమన ఇళ్లలో పాడైపోయిన టీవీ, ఫ్రిడ్జి,వాషింగ్ మిషన్స్ ఇలా ఈ వ్యర్థాల సేకరించి రీసైక్లింగ్ పంపించాలి.మీ ఇంట్లో వృథాగా ఉన్న వస్తువులు వెంటనే తొలగించాలి శానిటేషన్ చేయాలి.హుస్నాబాద్ లో ఉన్న ఖాళీ స్థలాల్లో నీళ్ళు నిల్వ ఉండి దోమల బెడద కు కారణమవుతున్నాయి వాటిని నివారించాలి.ప్రతి రోజోక కార్యక్రమాన్ని నిర్వహిస్తూ 99 రోజుల పాటు ప్రజా సమస్యలు పరిష్కారం చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలి.డ్రింకింగ్ వాటర్ సమస్య, డ్రైనేజీ ఇతర ఏ సమస్యలు ఉన్న మున్సిపల్ నుండి పరిష్కారం అవుతాయిరాబోయే వేసవికాలం లో తాగునీటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. నీటిని పొదుపుగా వాడుకోవాలిప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి ఆరోగ్యంగా ఉండేలా వైద్య పరీక్షలు నిర్వహించాలిక్రీడల నిర్వహణ,యువజన కార్యక్రమాలు చేయాలి.జూన్12 వరకు జరిగే ఈ కార్యక్రమాల్లో హుస్నాబాద్ నియోజకవర్గం అగ్రగామిగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

# తాగునీటి సమస్య రాకుండా కలిసికట్టుగా కృషి చేద్దాం

## -మంత్రి పొన్నం ప్రభాకర్






**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే, మార్చి 09 :**
చిగురు మామిడి లో సోమవారం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విజయవంతంలో నంబర్ వన్ గా నిలవాలని , ప్రభుత్వం గొప్ప అవకాశం కల్పించిందని తెలిపారు. తద్వారా గ్రామాల స్వరూపాన్ని మారుద్దామన్నారు .ఇందిరమ్మ ఇళ్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ప్రత్యేక లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు . అలాగే ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి, పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపని గ్రామాలకు ఎంత పెద్ద పనైనా చేసి పెడతా అని ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ తయారు చేయండనిరాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మండలాల స్థాయి సమావేశాల్లో మంత్రి అధికారులకు ఆదేశాలు..చిగురుమామిడి సైదాపూర్ మండలాల్లో సమావేశాలు:ప్రగతి ప్రణాళికను సమిష్టి కృషితో సక్సెస్ చేస్తాంగ్రామాల్లో సమస్యల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి.ఈ సమావేశంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పాల్గొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలులో చిగురుమామిడి సైదాపూర్ మండలాలను నంబర్ వన్‌గా నిలపాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ఎక్కడా తలెత్తకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి సైదాపూర్ మండలాల్లో జరిగిన సన్నాహక సమావేశాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో జిల్లా మండల స్థాయి అధికారులు ఆయా మండలాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో మాట్లాడిన మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గొప్ప కార్యక్రమం అని దీంతో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవచ్చని పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్త కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు సర్పంచులు మండల జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి స్పష్టం చేశారు. వేవంతంగా పనులు పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు. అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పారు. గ్రామాల్లో పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. విద్యార్థులను ప్రైవేటు పాఠశాలలకు పంపని గ్రామాల్లో ఎంత పెద్ద పనైనా చేసి పెడతానని హామీ ఇచ్చారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణకు కూడా అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రతి వ్యక్తికి సంబంధించిన హెల్త్ ప్రొఫైల్ తయారు చేసి ఆరోగ్య పరిస్థితులను పర్యవేక్షిం చాలని అధికారులను ఆదేశించారు. ప్రజల ఆరోగ్యాలు బాగుంటేనే గ్రామాలు బాగుంటాయని పేర్కొన్నారు. గ్రామాల్లో విద్య వైద్యము ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం తోపాటు తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలనీ ఆదేశించారు. ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు మెరుగైన సేవలందించాలన్నారు. చిగురుమామిడి లో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ. అధికారుల మందిరము సమిష్టిగా కృషి చేసి కరీంనగర్ జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సక్సెస్ చేస్తామని పేర్కొన్నారు. గ్రామాల వారీగా పంచాయతీ కార్యదర్శులు మండల అధికారులు తాగునీటి సమస్య రాకుండా మిషన్ మోడ్ పనిచేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని నిధులు నిధుల వినియోగంపై పకడ్బందీ ప్రణాళిక అవగాహనతో ముందుకు వెళ్లాలన్నారు. ప్రజల్ని కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని పేర్కొన్నారు. 99 రోజులపాటు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి గ్రామాలను సమూలంగా అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో పల్లెలను ప్రగతి పథంలో పయనించేలా చూస్తామన్నారు. ఆయా మండలాలకు సంబంధించి అధికారులు వివరాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోస్థానిక సంస్థల అడిషనల్...

# గ్రామీణ, పట్టణ పేదల ఉపాధిని దెబ్బతీసే వీబిజీ రామ్ జీ పథకాన్ని వ్యతిరేకించండి

### ఉపాధి హామీ కార్మికులతో మమేకమైన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్





**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : వైరా మండలం స్నానాలలక్ష్మీపురం గ్రామ ఉపాధిహామీ కార్మికులతో కలిసి వారి కష్ట సుఖాలు తెలుసుకొని వారికి పండ్లు పంచినారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ..యు పి ఏ ప్రభుత్వ హయాంలో సోనియా గాంధీ సూచనతో మన్మోహన్ సింగ్ గారి అధ్యక్షతన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రూపకల్పన చేశారని వ పథకం వలన వలస కార్మికులకు,గ్రామీణ, పట్టణ పేదలకు వరంగా ఉన్నదన్నారు.అటువంటి ఉపాధి హామీ పథకాన్ని మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికవర్గం, ప్రజల,మహిళల సమస్యలు మరింతగా పెరిగాయని అంతేగాక కార్మికుల హక్కులపై దాడికి పూనుకొని కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లగా మార్చి హక్కులను హరించి వేసిందని వ్యవసాయరంగం,పారిశ్రామికరంగం,అసంఘటితరంగం,సంఘటిత రంగాల్లో దాదాయ్ 50 శాతం మంది పనిచేస్తున్నారని,ఇటువంటి చట్టాన్ని రద్దు చేయడమంటే ప్రజల ప్రాథమిక హక్కులపై దాడి చేయడమేనని, మోడీ (బి జె పి) ప్రభుత్వం 2025 డిసెంబర్ లో తెచ్చిన వీ బి జీ రామ్ జీ పథకం ద్వారా 125 రోజులు పని కల్పిస్తున్నామని తెగచెప్పుకుంటున్నదని, అదే సమయంలో వ్యవసాయ సీజన్లో 60 రోజులు మినహాయించడం వలన ఆసమయంలో కార్మికులకు డిమాండ్ తగ్గి తక్కువ వేతనాలకు పని చేయాల్సిన స్థితి ఏర్పడుతుందని ఈ పథకం ద్వారాపనికల్పించమని డిమాండ్ చేసే హక్కు హరించబడుతుందని అంతేగాకుండా రాష్ట్ర ప్రభుత్వాలపై 40 శాతం మోపడం ప్రస్తుతం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రి శాసనసభ సభ్యుల సహకారంతో ప్రజాపాలన గావిస్తూ అనేక అభివృద్ధి పనులను చేపడుతున్న తరుణంలో ఇది రాష్ట్ర ప్రభుత్వానికి భారమని అన్నారు. అదే విధంగా మోడీ (బీ జె పి) ప్రభుత్వం ప్రవేశపెట్టిన వి బి జి రామ్ జీ పథకాన్ని వ్యతిరేకించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా కాంగ్రెస్ నాయకులు రంగా జనార్ధన్,స్నానాల్లక్ష్మీపురం సర్పంచ్ నూతి వెంకటేశ్వరరావు, మల్లు రామకృష్ణ,రత్నాకర్ తదితర గ్రామ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


# ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో శానిటరీ ఇన్స్పెక్టర్ కీచక ప్రవర్తన

### మండిపడ్డ మహిళా సంఘాలు




**ఖమ్మం :** ప్రపంచ వ్యాప్తంగా మహిళా దినోత్సవం ఘనంగా జరుపుకుంటున్న వేళ ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కర్యాలయంలో ఒక కీచకుడి ప్రవర్తన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రెండు నెలల క్రితం ఒక శానిటరీ ఇన్స్పెక్టర్ కూతురు వయసు ఉండే తోటి మహిళా ఉద్యోగులపై బాడీ షేమింగ్ చేస్తూ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని స్వయంగా మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కు పిర్యాదు చేసింది. పిర్యాదు చేసి రెండు నెలలు దాటినప్పటికి సదరు ఉద్యోగిపై చర్యలు తీసుకోక పోవడం వెనుక దాగి ఉన్న అంతర్యం ఏమిటనేది ఎవరికి బోధ పడడం లేదు.గత రెండు నెలల క్రితం కార్పొరేషన్ కార్యాలయంలో విధుల్లో ఉన్న మహిళా ఉద్యోగిణులు పట్ల ఒక శానీటరీ ఇన్స్పెక్టర్ఇష్టానుసారంగా నోటికోచ్చిన బూతులు మాట్లాడడమే కాకుండా కొంతమంది మహిళా ఉద్యోగిణులపై దాడికి కూడ ప్రయత్నించినట్లు తెలుస్తుంది. గత కొన్నెళ్లుగా సదరు శానిటరీ ఇన్స్పెక్టర్ మహిళా ఉద్యోగినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా కొంతమంది మహిళా ఉద్యోగిణులను బాడీ షేమింగ్ చేస్తూ శూనకానందం పొందడం,మరి కొంతమంది మహిళా ఉద్యోగిణుల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడడం నిత్యకృత్యంగా మారింది. తన మాట వినని మహిళా ఉద్యోగిణులపట్ల అసభ్యకరంగా కామెంట్లు చేస్తూ మానసికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు తెలుస్తుంది.సదరు శాడిస్ట్ శానిటరీ ఇన్స్పెక్టర్ వేధింపులు తట్టుకోలేక జనవరి ముప్పైవ తారీఖున మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కు మహిళా సదరు శానిటరీ ఇన్స్పెక్టర్ పై చర్యలు తీసుకోవాలంటూ మహిళా ఉద్యోగిణులు పిర్యాదు చేశారు దానికి స్పందించిన మేయర్ జవాన్ నుండి శానిటరీ ఇన్స్పెక్టర్ గా ప్రమోషన్ పొంది. లైంగిక ఆరోపణలు ఎదురుకుంటున్న వ్యక్తి మీద చర్యలు తీసుకోవాలంటూ పిర్యాదును మున్సిపల్ మీషనర్ కు ఎండార్స్ చేశారు. కానీ ఆ ఉద్యోగిపై చర్యలు తీసుకోవడానికి మున్సిపల్ కమీషనర్ వెనకాడటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.మహిళా ఉద్యోగిణులు పిర్యాదు చేసి నెల రోజులు దాటినాకనీసం చర్యలు తీదుకోవడం లేదని మహిళా ఉద్యోగిణులు వాపోతున్నారు,సాక్షాత్తు మంత్రి తుమ్మల ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో, ఒక మహిళా మేయర్ గా, ఒక ఐఏఎస్ కమీషనర్ గా పనిచేస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మహిళలకు రక్షణ కరువైందనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా కీచక శానిటరీ ఇన్స్పెక్టర్ ను విధుల నుండి తొలగించి మహిళా ఉద్యోగినులకు న్యాయం చేయాలని మహిళా సంఘాలు కోరుతున్నాయి.

# ఖమ్మం 10 వ డివిజన్ లో అలుగువాగు ఆక్రమణలు



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 10 వ డివిజన్లో అలుగు వాగు ఆక్రమణలు తొలగించేదెపుడు పూర్తిగా వాగును ఆక్రమించి కట్టిన ఓ కార్పొరేట్ కాలేజీ, ఉన్నతశ్రేణి అపార్ట్మెంట్ మున్సిపల్, రెవెన్యూ అధికారులకు కనిపించడం లేదా భూదాన్ భూముల్లో పేదల గుడిసెలను కూల్చిన రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు ఉన్నత వర్గాలు నిర్మించిన అక్రమ కట్టడాలు ఎందుకు కనిపించడం లేదుమంత్రి తుమ్మల ఆక్రమణలు తొలగించమని జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులను ఆదేశించినప్పటికీ అధికారులనుండి స్పందన ఎందుకు కరువైంది?అలుగు వాగు ఆక్రమణలు తొలగించకుండా కోట్ల రూపాయలు చేతులు మారాయని అనుమానాలు వ్యక్తం అవుతున్న తరుణంలో ఆక్రమణల తొలగింపును అడ్డుకుంటున్న జిల్లా మంత్రి ప్రధాన అనుచరుడెవ్వరు ?ఈ మొత్తం వ్యవహారంలో అధికారులు,రాజకీయ నాయకులప్రమేయంపై స్థానికుల అభిప్రాయాలతో వాస్తవిక కథనం రాబోతుంది.

# డిజిటల్ ప్రపంచంలో అప్రమత్తమే కీలకం సైబర్ క్రైమ్ డీఎస్పీ ఫణిందర్




**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**
ఖమ్మం : డిజిటల్ ప్రపంచంలో సురక్షితంగా ఉండేందుకు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండటమేనని సైబర్ క్రైమ్ డీఎస్పీ ఫణిందర్ అన్నారు. కిన్నెర నర్సింగ్ కాలేజీలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ..బ్యాంక్ ఖాతా నుండి డబ్బు పోతే, వెంటనే బ్యాంక్‌కు సమాచారం అందించి ఖాతాను స్తంభింపజేయాలని తెలిపారు.అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయకపోవడం, బలమైన పాస్‌వర్డ్‌లను ఉపయోగించడం, వ్యక్తిగత/ బ్యాంకింగ్ సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోకపోవడం ద్వారా ఆన్‌లైన్ మోసాలను అరికట్టవచ్చని అన్నారు. సైబర్ మోసానికి గురైనట్లయితే, వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్ లేదా www.cybercrime .gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు.సైబర్ స్టాకింగ్, నకిలీ సోషల్ మీడియా ప్రొఫైల్ మోసం, డిజిటల్ అరెస్ట్,వ్యాపార పెట్టుబడి,లోన్ యాప్, ఆన్‌లైన్ భద్రతా చిట్కాలు, పి ఎం కిసాన్ యోజన ఏ పి కే, బెట్టింగ్ యాప్, డిజిటల్ అరెస్ట్, పెట్టుబడి మోసాలు, 1930, ఎన్ సి ఆర్ పి పోర్టల్ గోల్డెన్ అవర్ యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొనిసైబర్ నేరాలపై విద్యార్థులకు క్విజ్ నిర్వహించారు .విజేతలకు బహుమతులు అందజేశారు.




# ఉద్యమకారులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

### ఉద్యమ పోరాటాల వలనే ఎస్సీ వర్గీకరణ సాధించాం

**-ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ.**




**జగిత్యాలలి09 మీడియా టుడే**
ఎస్సీ వర్గీకరణ పోరాటంలో భాగంగా తమపై నమోదైన కేసు విచారణ నిమిత్తం ఎమ్మార్పీఎస్ నాయకులు న్యాయవాది బిరుదుల లక్ష్మణ్ తో కలిసి జగిత్యాల కోర్టుకు హాజరయ్యారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, గతంలో మల్యాల ఎక్స్ రోడ్ వద్ద నిర్వహించిన రహదారి దిగ్బంధనంపై మల్యాల పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ కేసులో ఎమ్మార్పీఎస్ నాయకులు మీసాల సాయిలు, నక్క సతీష్, సోమవారం కోర్టు విచారణకు వచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నక్క సతీష్ మాట్లాడుతూ, పోరాటాలతోనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమైందని ఎమ్మార్పీఎస్ నాయకులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని నక్క సతీష్ డిమాండ్ చేశారు.

# ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు బ్యాంకులు తోడ్పాటు అందించాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి - బ్యాంకర్లతో డీసీసీ,డి.ఎల్.ఆర్.సి. సమావేశం






**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు బ్యాంకులు తోడ్పాటు అందించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ ప్రజ్ఞ సమావేశ మందిరంలో సోమవారం బ్యాంకర్లతో డీసీసీ, డిఎల్ఆర్సి సమావేశం నిర్వహించారు. వ్యవసాయ రంగ రుణాల పంపిణీ, విద్యా రుణాలు, హౌసింగ్ రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాల పంపిణీ, పీఎం విశ్వ కర్మ పథకం, పీఎం ఉపాధి కల్పన, ముద్ర పథకాల అమలు, స్వశక్తి మహిళా సంఘాల రుణ పంపిణీ లక్ష్యం వంటి పలు అంశాలపై అదనపు కలెక్టర్ బ్యాంకర్లతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ మూడవ త్రై మాసికం ముగిసే నాటికి ఆర్బిఐ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో ప్రయారిటీ రంగం నందు నిర్దేశించుకున్న రుణ పంపిణీ లక్ష్యంలో 78.53 శాతం చేరుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రయార్టీ రంగ రుణాల పంపిణీ అంశంలో ఆశించిన స్థాయిలో పురోగతి సాధించని బ్యాంకులు చివరి త్రైమాసికంలో లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ప్రైవేట్ రంగ బ్యాంకులు ప్రయార్టీ సెక్టార్ రుణ లక్ష్యాలు చేరుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 97 కోట్ల రూపాయల విద్య రుణాలు పంపిణీ చేయాలని లక్ష్యం పెట్టుకున్నప్పటికీ ఇప్పటి వరకు కేవలం 22.56 కోట్లు మాత్రమే పంపిణీ చేశామని అన్నారు. యువతకు, విద్యార్థులకు విద్య రుణాల పట్ల అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు. పంట రుణాల పంపిణీలో బ్యాంకర్లు 74.57 శాతం పురోగతి సాధించారని, గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం వ్యవసాయ ఇన్ ఫ్రా రుణాల పంపిణీ కొంత మెరుగుపడి 46.66 శాతానికి చేరుకుందని, చివరి త్రైమాసికం ముగిసే లోపు వీలైనంత మేరకు అగ్రి ఇన్ ఫ్రా రుణాలు అందించాలని అన్నారు. వ్యవసాయ ఇన్ ఫ్రా పెంపుదలకు బ్యాంకులు ఎటువంటి రుణాలు మంజూరు చేస్తాయి, వాటిని ఎలా రైతులు వినియోగించుకోవాలో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. ఎం.ఎస్.ఎం.ఈ లకు 2025-26 లో 2968.3 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా, డిసెంబర్ చివరి నాటికి 1800.27 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు పెంచే పథకాలపై అవగాహన కల్పించి రుణాలు అందించాలని అన్నారు. డిసెంబర్ చివరి నాటికి పీఎంఈజిపి క్రింద 211 యూనిట్లను మార్జిన్ మనీ 10 కోట్ల 62 లక్షలతో ఏర్పాటు చేయడం ద్వారా 2321 మందికి ఉపాధి అవకాశాలు లభించాయని తెలిపారు.మెప్మా ద్వారా ఎం.సి.పి. జనరేట్ చేసిన మహిళా సంఘాలకు రుణ పంపిణీ ప్రక్రియ బ్యాంకర్లు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో స్వశక్తి మహిళా సంఘాల ఎన్.పి.ఏ. 1.89 ఉందని, దీనిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని, రుణ రికవరి నోటిసులు జారీ చేయాలని, మొండి బకాయిల వసూళ్లకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పీఎం స్వానిధి క్రింద వీధి వ్యాపారులకు సకాలంలో రుణాల పంపిణీ పూర్తి చేయాలన్నారు.పీఎం విశ్వకర్మ పథకం సంబంధించి శిక్షణ అందించిన తర్వాత బ్యాంకుల వద్ద పెండింగ్లో ఉన్న 169 అభ్యర్థులకు రుణం అందించేందుకు అవసరమైన కార్యాచరణ చేపట్టాలన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం రవిప్రసాద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ ఎన్. విజయలక్ష్మీ, పరిశ్రమల శాఖ ఏడి ఈ. నకుల్ రెడ్డి, డీఎస్సీఓ ఏపీఎం జె. సరస్వతి, ఆర్బీఐ ఎల్డీఓ గోమతి, నాబార్డ్ డీడీఎం సుజీత్ కుమార్, వివిధ బ్యాంకుల కంట్రోలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్స్ని సన్మానించిన సోషల్ మీడియా బృందం



**( సూర్యాపేట జిల్లా)// హుజుర్ నగర్: మీడియా టుడే మార్చ్ 09**

– సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల మున్సిపాలిటీలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్స్ గా గెలుపొందిన బి.ఆర్.ఎస్ పార్టీ కౌన్సిలర్స్ కి పట్టణ ఆఫీస్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఘనంగా శాలువాతో సన్మానించి , శుభాకాంక్షలు తెలిపిన దీ=హా పార్టీ హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు, హుజూర్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి లంకెపల్లి నాగార్జున లు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఈరోజు మున్సిపల్ మొదటి కౌన్సిల్ సమావేశంలో పాల్గొంటున్న శుభ సందర్భంగా,వార్డ్ సమస్యల పట్ల పూర్తి అవగాహనతో సమావేశంకి హాజరవుతున్నటువంటి కౌన్సిలర్లకి, మద్దతు పలికి సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక గొంతును వినిపించాలి అని, రానున్న రోజుల్లో ప్రతి వార్డ్ లో ఉన్నటువంటి, సమస్యలను సమావేశ దృష్టికి తీసుకెళ్తూ వాటిని పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా,ముఖ్యంగా వేసవి లో ఎదురైయ్యే నీటి సమస్యల కోసం, వీధి దీపాలు, అంతర్గత రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థ, కరెంట్ కోతలు, పరిశుభ్రత పై ప్రత్యేక అంశాలను లేవనెత్తాలని లని కోరారు. ఈ కార్యక్రమంలో.. మలిదశ ఉద్యమ నాయకులు ఇంజమూరి రాజేష్,చిట్యాల శ్రీను బి,ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిలకర్ర రామస్వామి, మాజీ సర్పంచ్, నన్నెపంగ వెంకట్ లక్ష్మి, మిడత పల్లి శ్రీను, ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు లావుద్య శ్రీను నాయక్, ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగ శేఖర్,మండల సోషల్ మీడియా సభ్యులు కొత్త నాగయ్య, పాల్గొన్నారు.

# హరిణవనస్థలి పార్క్లో అనన్య రిసార్ట్పై మంత్రి కొండా సురేఖ ఆకస్మిక తనిఖీ

### అవకతవకలు గుర్తింపు - రిసార్ట్ నిర్వహణ రద్దుకు ఆదేశాలు





**వరంగల్ జిల్లా బ్యూరో మర్చి 09,మీడియా టుడే**

హైదరాబాద్,లో ఉన్న మహావీర్ హరిణ వనస్థలి జాతీయ పార్క్లోని అనన్య రిసార్ట్ను రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రిసార్ట్ నిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయని వచ్చిన ఫిర్యాదుల మేరకు అధికారులతో కలిసి ఆమె తనిఖీలు నిర్వహించారు.తనిఖీల సందర్భంగా రిసార్ట్లో సందర్శకులకు కనీస వసతులు కూడా సక్రమంగా అందించడం లేదని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. టాయిలెట్లు, స్విమ్మింగ్ పూల్, కాటేజీలు, కిచెన్ తదితర విభాగాల్లో నిర్వహణ తీవ్ర నిర్లక్ష్యంగా ఉందని గుర్తించారు. కుటుంబాలతో వచ్చే పర్యాటకులకు ఇబ్బందులు కలిగే పరిస్థితులు ఉండటం ఆందోళనకరమని పేర్కొన్నారు.గత పదేళ్లుగా ఒక ప్రైవేట్ సంస్థ ఈ రిసార్ట్ను లీజ్కు తీసుకుని నిర్వహిస్తున్నప్పటికీ ప్రభుత్వ నిబంధనలను పాటించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించిందని మంత్రి తెలిపారు. ఈ కాలంలో ప్రభుత్వానికి కేవలం ఒక్కసారి మాత్రమే పన్నులు చెల్లించినట్టు తనిఖీలో వెల్లడైందని పేర్కొన్నారు.అదే విధంగా రిసార్ట్లో బుకింగ్స్ను సరైన బిల్లులు ఇవ్వకుండా నిర్వహిస్తున్నట్లు కూడా గుర్తించామని తెలిపారు. బిల్లులు లేకుండా బుకింగ్స్ నిర్వహించడం వల్ల ప్రభుత్వానికి భారీగా ఆదాయ నష్టం జరుగుతున్నదని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని దాచిపెట్టే విధంగా కార్యకలాపాలు నిర్వహించడం తీవ్రమైన విషయం అని అన్నారు.రిసార్ట్లో పనిచేస్తున్న సిబ్బందికి కూడా సరైన విధంగా జీతాలు చెల్లించడం లేదని, అకౌంట్ పే విధానంలో కాకుండా ఇతర మార్గాల్లో చెల్లింపులు జరుగుతున్నట్టు తనిఖీలో తేలిందని వెల్లడించారు. వారికి పీఎఫ్ వంటి భద్రతా సౌకర్యాలు కూడా కల్పించకపోవడం కార్మిక చట్టాలకు విరుద్ధమని మంత్రి తెలిపారు.అటవీ ప్రాంతాల్లో నిర్వహించే ఎకో టూరిజం కార్యకలాపాలు ప్రకృతి పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. జాతీయ పార్క్ పరిధిలో జరిగే కార్యక్రమాలు వన్యప్రాణుల సంరక్షణకు భంగం కలగకుండా ఉండాలని, వాణిజ్య ప్రయోజనాల కోసం అటవీ ప్రాంతాలను దుర్వినియోగం చేయకూడదని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో మరో రెండు నెలల్లో ప్రైవేట్ సంస్థ వద్ద ఉన్న రిసార్ట్ నిర్వహణను పూర్తిగా రద్దు చేసి, అటవీశాఖ స్వాధీనం చేసుకునే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఈ ప్రాంతాన్ని అటవీశాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసి, ఎకో టూరిజం ప్రమాణాలకు అనుగుణంగా మెరుగైన సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామని తెలిపారు.అటవీ ప్రాంతాల్లో నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు.ఈ తనిఖీలో సీసీఎఫ్ ప్రియాంక వర్గీస్, రంగారెడ్డి డీఎఫ్ఓ రోహిత్ గోపిడి, ఎఫ్డీఓ వెంకటయ్య, ఎఫ్ఆర్ఓ సాయి ప్రకాశ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# టీ20 ప్రపంచ కప్లో విజేతగా నిలిచిన భారత జట్టుకు అభినందనలు మాజీ ఎంపీ నామ

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**



ఖమ్మం : టీ20 ప్రపంచ కప్లో అద్భుత విజయాన్ని సాధించి టైటిల్ను కైవసం చేసుకున్న భారత క్రికెట్ జట్టుకు బీఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భారత జట్టు ప్రదర్శించిన అద్భుత ఆట దేశ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. టీ20 ప్రపంచ కప్లో ఇది భారత జట్టుకు మూడో టైటిల్ కావడం ఎంతో ప్రత్యేకమని పేర్కొన్నారు. జట్టు ఆటగాళ్ల సమిష్టి కృషి, పట్టుదల, అంకితభావం ఈ విజయానికి ప్రధాన కారణమని కొనియాడారు. కీలక మ్యాచ్లలో ఒత్తిడిని జయిస్తూ భారత జట్టు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిందని వివరించారు. భారత క్రికెట్ జట్టు కెప్టెన్, ఆటగాళ్లు, కోచ్లు మరియు సహాయక సిబ్బంది అందరూ ఈ విజయానికి ఎంతో కష్టపడ్డారని పేర్కొన్నారు. దేశం మొత్తం ఆశలు పెట్టుకున్న సమయంలో అద్భుతంగా ఆడుతూ భారత జట్టు మరోసారి ప్రపంచానికి తన సామర్థ్యాన్ని చాటిందని అభిప్రాయపడ్డారు. ఈ విజయం భారత యువతకు మరింత ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు. క్రీడల ద్వారా దేశ గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా పెంచిన భారత క్రికెట్ జట్టుకు దేశ ప్రజల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా భారత జట్టు ఇలాంటి విజయాలను సాధిస్తూ దేశానికి మరింత కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రపంచ క్రీడా వేదికలపై భారత జెండాను ఎగురవేస్తూ మరిన్ని విజయాలను సాధించాలని ఆటగాళ్లకు శుభాభినందనలు తెలిపారు.

# బీసీలకు రక్షణ చట్టం తేవాలి

### బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు డిమాండ్




**( సూర్యాపేట జిల్లా)// హుజుర్ నగర్ : మీడియా టుడే మార్చి09:**


ఇటీవల కాలంలో బీసీ కులస్తులపై దాడులు పెరుగుతున్నందున వారికి బీసీ రక్షణ చట్టం తేవాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం ఆయన సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో తహసిల్దార్ కార్యాలయం బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ.... దశాబ్దాల కాలంగా బీసీ ఉద్యమాలు నిర్వహిస్తూ దేశంలో బీసీల కు న్యాయం జరగాలంటే కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని కేంద్రం 2 లక్షల కోట్ల నిధుల తో సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు 50 వేల కోట్లు కేటాయించాలని రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని విదేశాలలో చదువుకుంటున్న బిసి విద్యార్థిని విద్యార్థులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ల నిధులను తక్షణమే మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఏప్రిల్ నెల నుంచి జరగనున్న జనగణన లో కుల గణన చేపట్టాలని లేకపోతే బీసీలు మరో దశాబ్ద కాలం వెనుకబాటు తనానికి గురవుతారని కుల గణన చేపట్టాలని బిజెపి ప్రభుత్వం ప్రతిపక్ష స్థానంలో ఉన్నప్పుడు పార్లమెంట్లో అనేక సందర్భాల్లో నాటి ప్రభుత్వాన్ని కోరారని తీరా బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు దాటుతున్నప్పటికీ కుల గణన పై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. ధర్నా కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు చిలక రాజు శ్రీను, సహాయ కార్యదర్శి కొమ్రాజు వెంకట్, ఏఐవైఎఫ్ నాయకులు పరికె భరత్, బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,బండి శ్రీనివాస్, ఎస్ కే జానీ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భూక్య జంపన్న ఆధ్వర్యంలో 26వ విడత ఉచిత కంటి వైద్య శిబిరం

### ఈ నెల 11న తాడ్వాయిలో మెగా కంటి శిబిరం

### - ప్రజలు వినియోగించుకోవాలని పిలుపు

**ములుగు జిల్లా బ్యూరో మర్చి 09, మీడియా టుడే**



ములుగు జిల్లా బీఆర్ఎస్ నాయకుడు భూక్య జంపన్న ఆధ్వర్యంలో ప్రజా సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా 26వ విడత ఉచిత మెగా కంటి వైద్య శిబిరాన్ని ఈ నెల 11న తాడ్వాయి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించనున్నట్లు జంపన్న తెలిపారు. మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జంపన్న పలు సేవా కార్యక్రమాలు చేపడుతూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ఈ కంటి వైద్య శిబిరంలో నిపుణులైన వైద్యుల బృందం పాల్గొని కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా పరీక్షలు నిర్వహించనున్నారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు, కంటి అద్దాలు అందించడంతో పాటు కంటి లోపాలు ఉన్నవారిని గుర్తించి శస్త్రచికిత్స అవసరమైన రోగులను ప్రత్యేకంగా ఎంపిక చేయనున్నారు. అనంతరం వారికి మెరుగైన చికిత్స అందించేందుకు ప్రత్యేక బస్సు ద్వారా ఆసుపత్రికి తరలించి ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించే ఏర్పాట్లు కూడా చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా భూక్య జంపన్న మాట్లాడుతూ, మారుమూల గ్రామాల్లో నివసిస్తున్న వృద్ధులు, చిన్నారులు మరియు కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల ఆరోగ్యం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించడం తన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన పేర్కొన్నారు.స్థానిక ప్రజలు కూడా జంపన్న చేపడుతున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ ఆయనకు మద్దతు తెలుపుతున్నారు.

## రంజాన్ పండుగ ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

**అధికారులు, ముస్లిం పెద్దలతో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చర్చ**



**హనుమకొండ, జిల్లా మార్చి09,మీడియా టుడే.**

రంజాన్ పండుగ సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి సోమవారం హనుమకొండ భవానీనగర్‌లోని తన క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ముస్లిం పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ, ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఆనందంగా, శాంతియుత వాతావరణంలో జరుపుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. రంజాన్ పండుగ సోదరభావం, శాంతి, సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో ఈ పండుగను జరుపుకోవాలని కోరారు. మసీదుల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు, పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్ వంటి సౌకర్యాలను కల్పించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. సమావేశంలో ముస్లిం పెద్దలు తమకు అవసరమైన ఏర్పాట్లపై సూచనలు ఇవ్వగా, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అధికారులు, ముస్లిం ప్రతినిధులు మరియు స్థానిక నాయకులు సమావేశంలో పాల్గొన్నారు

### డిగ్రీ కళాశాలలో విజయవంతంగా

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక

**మూడవ రోజు టాయిలెట్లు, పరిసరాలు శుభ్రం**

**కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి**



**నేలకొండపల్లి మార్చ్9 మీడియా టుడే**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పది రోజుల స్పెషల్ డ్రైవ్ కార్యాచరణ ప్రణాళికను స్థానిక డిగ్రీ కళాశాలలో విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి తెలిపారు. జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మూడవ రోజు కళాశాలలో ఉన్న మూత్రశాలలు, మరుగుదొడ్లు శుభ్రం చేసి మంచినీటి నల్లాల వద్ద అపరిశుభ్రంగా ఉన్న కాగితాలు చెత్తను తొలగించామని చెప్పారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికను మరింత విజయవంతంగా కొనసాగించేందుకు అధ్యాపకులు, విద్యార్థులు కృషి చేయాలని, కళాశాల ప్రాంగణంలోని టాయిలెట్స్, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యతగా గుర్తించాలన్నారు.

## సైబర్ నేరాలు,మాదకద్రవ్యాల వాడకంపై అప్రమత్తంగా ఉండాలి

**నేలకొండపల్లి సబ్ ఇన్స్పెక్టర్ సంతోష్**



**నేలకొండపల్లి మార్చ్9 మీడియా టుడే**

నేటి ఆధునిక సమాజంలో పెరిగిన సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపిస్తున్న సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వాడకం పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై పి సంతోష్ అన్నారు. సోమవారం మండలంలోని ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నివారణ అనే అంశంపై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో రోజురోజుకు పెరుగుతున్న మాదక ద్రవ్యాల వాడకం విద్యార్థుల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నా యన్నారు. తద్వారా విద్యార్థులు చదువులో రాణించలేకపోవడంతో పాటు మత్తు పదార్థాలకు బానిసై అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ విలువైన జీవితాలను విచ్ఛిన్నం చేసుకుంటున్నారన్నారు. ప్రతి విద్యార్థి నిత్యం సమాజ పరిణామాలు, మార్పులను గమనిస్తూ మంచి చెడుల తారతమ్యాలను గుర్తించి అందుకు అనుగుణంగా తాము ఎంచుకున్న రంగంలో రాణించేందుకు అత్యంత క్రమశిక్షణాయుతంగా విద్యను అభ్యసించడంతో తల్లిదండ్రులకు పాఠశాలకు కన్న ఊరికి మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. అనంతరం వివిధ అంశాలలో విద్యార్థులలో నెలకొన్న అనుమానాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు ఆరెగూడెం పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న నూతన పెన్షన్ల మంజూరిలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



**వలిగొండ మార్చి 9 మీడియా టుడే**

రాష్ట్రంలో గత మూడు సంవత్సరాలుగా అనేకమంది వికలాంగులు, మరియు వృద్ధులు, వితంతువులు ఎదురుచూస్తున్న నూతన పెన్షన్ల మంజూరిలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వైఫల్యం చెందిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య విమర్శించారు సోమవారం వలిగొండ మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం వాకిటి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ తో కలిసి పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనేకమంది పెన్షన్ కు అర్హత కలిగి ఉన్నప్పటికీ ప్రభుత్వం నూతన పెన్షన్లు మంజూరు చేయకపోవడం వల్ల వృద్ధులు వికలాంగులు మరియు వితంతు మహిళలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని,ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి వెంటనే నూతన పెన్షన్లను జాప్యం చేయకుండా మంజూరు చేయాలని, అదేవిధంగా ప్రభుత్వం ఎన్నికల్లో భాగంగా వికలాంగులకు 6000, వృద్ధులకు 4000 పెన్షన్ పెంచుతామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని,నత్త నడకన కొనసాగుతున్న ధర్మారెడ్డిపల్లి కాలువ మరమ్మత్తు పనులను వెంటనే పూర్తి చేసి వచ్చే పంటకు రైతాంగానికి నీరునందించాలని, ప్రభుత్వం అధికారులు కాల్వ మరమ్మత్తు పనులను పూర్తి చేసేందుకు వెంటనే ఇరిగేషన్ జిల్లా మరియు డివిజన్ అధికారులు పరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,కూర శ్రీనివాస్, కందడి సత్తిరెడ్డి,కొండే కిష్టయ్య,చీర్క శ్రీశైలం రెడ్డి,కర్ణకంటి యాదయ్య, దుబ్బలింగం,కవిడే సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా మణులకు అన్ని రంగాల్లో సముచిత గౌరవం కల్పించాలి

**మీడియా టుడే మధిర:**

మహిళలను అన్ని రంగాల్లో సముచిత గౌరవం తో ప్రోత్సహించటం వలన వారి ఉన్నత స్థితికి , ఆశయసాధనకి రాజమార్గం ఏర్పాటు చేసుకోగలుగుతారు. ఎర్రుపాలెం మండల పరిధిలోని రాజుల దేవరపాడు గ్రామపంచాయతీ నందు మహిళా దినోత్సవన్ని పురస్కరించుకొని సోమవారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గూడూరు రమణారెడ్డి హాజరై వివిధ రంగాల్లో ఉన్న మహిళ మణులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మన జీవితానికి వెలుగు,మార్గం దిశా నిర్దేశం చేసిన స్త్రీమూర్తులను గౌరవించడం మన సాంప్రదాయమన్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచి పాశం అనూష, ఉపసర్పంచ్ బత్తుల ప్రమీల, గ్రామ సెక్రెటరీ విజయలక్ష్మి, స్కూల్ టీచర్ పోతురాజు, నాగమణి, ఏలూరు విజయలక్ష్మి, దెందుకూరు నాగమణి,



దుద్దుకూరు సరస్వతి, కనకదుర్గ, వేములపల్లి అంజలి, పసుపులేటి సామ్రాజ్యం, శ్రీరామ్ బుజ్జి, పెరుగు ఉషారాణి, వార్డు మెంబర్స్ ఐలూరు కృష్ణకుమారి, శీలం జ్యోతి, దుద్దుకూరు నాగలక్ష్మి, ఐలూరు చిన్న పుల్లారెడ్డి, వెంకటరెడ్డి, చెన్నయ్య, లక్ష్మయ్య, పాశం రవి, సానికొమ్ము సీతారామయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు

## ఒక్క టీకాతో మహిళల గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణ

**జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ రాజశేఖర గౌడ్**

**నేలకొండపల్లి మార్చ్ 9 మీడియా టుడే**



ప్రస్తుత ఆధునిక సమాజంలో మహిళలను తీవ్రంగా వేధిస్తున్న గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ ను ఒక్క టీకా మందుతో నివారించవచ్చని జిల్లా ఆస్పత్రి డాక్టర్ రాజశేఖర్ గౌడ్ అన్నారు. ఇటీవల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకముగా చేపట్టిన మహిళలలోని గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ నివారణ హెచ్ పివి టీకాను సోమవారం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో గ్రామ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల్లో రోజురోజుకు పెరుగుతున్న గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ వ్యాధితో మహిళలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న హెచ్ పివి టీకా ద్వారా మహిళల ఆరోగ్య పరిరక్షణకు భరోసా ఇస్తూ రక్షణ కవచంలా నిలుస్తుందన్నారు. 2011 జనవరి నుండి 2012 ఫిబ్రవరి మధ్యలో జన్మించిన ఆడపిల్లలకు ఈ వ్యాక్సినేషన్ అందించడం జరుగుతుందన్నారు. నిర్దిష్టమైన ప్రణాళికతో వాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో ఆశా కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తల ద్వారా పాఠశాలలలో చదివిన నమోదైన రికార్డుల ద్వారా విద్యార్థుల యొక్క వివరాలను సేకరించి ఆన్లైన్లో నమోదు చేయడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రణాళిక బద్ధంగా సామాజిక ఆరోగ్య కేంద్రం నందు టీకాలను ఇవ్వటం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని క్యాన్సర్ రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల నియోజకవర్గ స్థాయి ప్రత్యేక అధికారి రమేష్, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ మంగళ, మండల వైద్యాధికారులు డాక్టర్ సన, డాక్టర్ రాజేష్, ఎంపీడీవో శ్రీ ఎర్రయ్య, తహసిల్దార్ వి వెంకటేశ్వర్లు, మండల విద్యాశాఖ అధికారి బి చలపతిరావు, ఉప సర్పంచ్ మద్దినేని మహేశ్, చంద్రశేఖర్, ఫార్మసిస్ట్ జోష్ణ, నర్సింగ్ అధికారులు, స్థానిక వైద్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జంపాల స్టేషన్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ ఉచిత మెగా వైద్య శిబిరం

**సర్పంచ్ కుర్రి మహేష్**



**మీడియా టుడే గరిడేపల్లి )**

గరిడేపల్లి మండలం తాళ్లమల్కాపురం గ్రామంలో యశోద హాస్పిటల్ మలక్ పేట, జంపాల సోషల్ సర్వీసెస్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా సోమవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈశిబిరాన్ని సర్పంచ్ మహేష్ ప్రారంభించారు . ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు పెట్టి ఉచితంగా వైద్యం అందిస్తున్న యశోద హాస్పిటల్ యజమానికి కృతజ్ఞతలు తెలియజేశారు అదే విధంగా ఈ సహకారం అందించిన జంపాల శీను కి ధన్యవాదాలు తెలియజేశారు,ఉచిత వైద్య శిబిరాని గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు భారీ సంఖ్యలో తరలివచ్చి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. షుగర్, బిపి, ఈసీజీ, టుడిఈకో వంటి ఖరీదైన పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు. యశోద హాస్పిటల్ వైద్య బృందం గ్రామస్తులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించడంతో చాలా సంతోషంలో వున్నారు. మెగా వైద్య శిబిరాన్ని ఉద్దేశించి నేతలు మాట్లాడుతూ ప్రజలంతా ఆరోగ్యం పట్ల శ్రద్ద తీసుకోవాలని, జబ్బు చేసిన తరువాత హాస్పిటల్ కు పరిగెత్తే బదులు ముందుగా టెస్టులు చేసుకొని తగుజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ ల ఫోరమ్ మండల అధ్యక్షులు గుండు రామాంజిగౌడ్, మూలగుంట్ల సీతారాంరెడ్డి, సర్పంచ్ లు కుర్రి మహేష్, బానోతు సరోజ, ఉపసర్పంచ్ యామగాని శైలజ, వార్డు సభ్యులు బానోతు జయరాం నాయక్, గండమళ్ళ సుధాకర్, అనంతు కాశయ్య, అనంతు త్రివేణినరేష్, బి.సందీప్, బానోతు వెంకటేశ్వరు, వట్టికూటి వెంకటనర్సయ్య, రాతికింది అంజయ్య, యామగాని సైదులు, రాతికింది సాయి, కొమరాజు గోపాలం, జంపాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వేద హై స్కూల్ శ్యామ్ సుందర్ రెడ్డికి డాక్టరేట్ పురస్కారం

**మానకొండూర్ మీడియా టుడే మార్చి 9:**



మానకొండూరు మండలానికి చెందిన వేద హై స్కూల్ కరస్పాండెంట్ డా. పరసా శ్యామ్ సుందర్ రెడ్డి వీ.ఎస్సి, మీ×ూ, దీ.జు.ఎ మార్చి 7వ తేదీన పాండిచ్చేరిలో జరిగిన కాన్వొకేషన్ సభలో ఎడ్యుకేషన్ విభాగంలో ప్రతిభా పాటవాలు కల్గిన కొంతమందికి వారి సేవలు గుర్తించి జర్మనీకి చెందిన ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ వారు డాక్టరేట్ పురస్కారాన్ని ప్రదానం చేశారు. సుమారుగా 30 సంవత్సరాలు పైబడి విద్యా రంగంలో చేసిన విశిష్ట సేవలు, సమాజ అభివృద్ధికి అందించిన సహకారం, వేల మంది విద్యార్థులలో విలువలతో కూడిన విద్యను ప్రోత్సహించడంలో చూపిన కృషికి గాను డాక్టరేట్‌ను ప్రదానం చేసినట్లు యూనివర్సిటీ ప్రతినిధులు తెలిపారు. ఢిల్లీ నగరంలో, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉన్నతమైన విద్య అందించి రిటైర్మెంట్ తర్వాత వేద హై స్కూల్ ద్వారా గ్రామీణ ప్రాంత మధ్యతరగతి కుటుంబ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ, వారి భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న డా. పి శ్యామ్ సుందర్ రెడ్డి స్థానిక ప్రజలు, విద్యావేత్తలు స్నేహితులు ఉపాధ్యాయులు అభినంది ంచారు. ఈ సందర్భంగా ఆయనకు అభినందనలు వెల్లువెత్తాయి.

## నూతన కార్పొరేటర్లకు సన్మానం



**కరీంనగర్ మీడియా టుడే మార్చి 9**

కరీంనగర్ నగరపాలక సంస్థ మున్సిపల్ ఎన్నికలలో రేకుర్తి 19వ, 20వ డివిజన్ల కార్పొరేటర్ లుగా విజయం సాధించిన 19వ డివిజన్ కార్పొరేటర్ సుధగోనిమాధవి-కృష్ణగౌడ్, 20వ డివిజన్ కార్పొరేటర్ పర్వతం మల్లేషం లను ఎస్ ఎస్ హిల్స్ కాలనీ అధ్యక్షులు నారెడ్డి రాజిరెడ్డి, కాలనీ వాసులు శ్రీనివాస్, కుమారస్వామి, రమేష్, మహేందర్, రమణారెడ్డి తిరుపతి తదితరులు నూతనంగా ఎన్నుకోబడిన కార్పొరేటర్ లను శాలువా లతో ఘనంగా సన్మానం చేశారు. అనంతరం కాలనీ వాసుల సమస్యలను ద్రుష్టికి తీసుకెళ్లారు. డ్రైనేజీ సమస్య మరియు సీసీ రోడ్ లను త్వరలో పరిష్కారం చేస్తామని కార్పొరేటర్లు పేర్కొన్నారు.

## శ్రీ తుషాల్ ప్లే స్కూల్‌లో ఘనంగా 19వ వార్షికోత్సవ వేడుకలు

**శేరిలింగంపల్లి మీడియా టుడే న్యూస్ మార్చ్ 9:**



చందానగర్ డివిజన్‌లోని గౌతమి నగర్ కాలనీలో ఉన్న శ్రీ తుషాల్ ప్లే స్కూల్ 19వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు . ప్లేస్కూల్ నిర్వాహకురాలులక్ష్మీ మాజీ కార్పోరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి ని సన్మానించారు. వార్షికోత్సవం సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్ర మాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల భవిష్యత్తు నిర్మాణంలో ప్రీ-స్కూల్ విద్య ఎంతో కీలకమని తెలిపారు. పిల్లలలో ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు .విద్యార్థులు మంచి విద్యతో పాటు మంచి విలువలు అలవర చుకొని భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,కాలనీ వాసులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



**మీడియా టుడే ప్రతినిధి కృష్ణ మార్చి 9 కోదాడ (చిలుకూరు)**

చిలుకూరులో సోమవారం ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా వచ్చిన ఐదు లక్షల రూపాయలతో 10 వి వార్డులో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు చిలుకూరు సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య, ఎంపీడీవో నరసింహారావు శంకుస్థాపన చేశారు. గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అన్ని వార్డులో సమస్యలను పరిష్కరిస్తామని సర్పంచ్ తెలిపారు. పనులను నాణ్యతతో ,వేగంగా పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బెల్లంకొండ నాగయ్య, పంచాయతీ కార్యదర్శి షరీపుద్దీన్, అలసగాని జనార్ధన్, గ్రామ శాఖ అధ్యక్షులు షేక్ సోంద్,షాఖీర్, ఉపేందర్, అఖిలపక్ష నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆక్రమిత ప్రభుత్వ భూములు పేదలకు పంచుతాం

### హెల్త్ సెంటర్, వీవో భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి భూమిపూజ



**తిమ్మాపూర్ మీడియా టుడే మార్చి 9:**

తిమ్మాపూర్ గ్రామములో ఆక్రమణలకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని పేదలకు పంచుతామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ లో నిర్మించనున్న ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం,మహిళా సంఘ భవన నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా స్థానికులు కొందరు తిమ్మాపూర్ లో పలు చోట్ల ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురైనట్టుగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఈ విధంగా మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురవుతుంటే చూస్తూ ఉర్కోబోమని ఆయన స్పష్టం చేశారు. తిమ్మాపూర్ లో సర్వేలు జరిపించి ఆక్రమణలకు గురైన భూములను తిరిగి స్వాధీనం చేసుకుంటామన్నారు. ఈ దిశగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. భూమి లేని నిరుపేదలకు ఆ స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. నిర్మాణం పనులు చేపట్టనున్న ఆరోగ్య ఉప కేంద్రం స్థలం వద్ద నీరు నిలవకుండా కాలువ ద్వారా మళ్లించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు సూచించారు. వీవో భవన నిర్మాణాన్ని మే మాసాంతానికల్లా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా నీటి సౌకర్యం కోసం వీవో భవనం వద్ద బోరు వెల్ వేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే చెప్పారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. ప్రభుత్వం ఇస్తున్న ప్రోత్సాహకాల వల్ల ఇప్పటికే ఎంతో మంది మహిళలు పారిశ్రామివేత్తలుగా ఎదిగారని ఆయన చెప్పారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మహిళా సంఘాలను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు మూడు పర్యాయాలు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలను మోసం చేసిందని డాక్టర్ కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని, ఇప్పటి వరకు తిమ్మాపూర్ గ్రామానికి 47 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, మలి,తుది విడుతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమాల్లో తిమ్మాపూర్ తహశీల్దార్ కర్ర శ్రీనివాస్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి మల్హోత్ర, ఎంపీవో ప్రదీప్, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ గంకిడి లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ పైడిపల్లి అంజిబాబు, మండల వైద్యాధికారి డాక్టర్ ప్రసిల్లా, డాక్టర్ పుల్లారావు, పశువైద్యాధికారి డాక్టర్ టి.మౌనిక, పంచాయతీరాజ్ ఏఈ స్నేహజ్యోతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు శ్రీగిరి రంగారావు, పార్టీ నాయకులు పోలు రాము,రమేశ్, చింతిరెడ్డి లక్ష్మారెడ్డి, ముప్పిడి సంపత్ రెడ్డి, నగునూరి శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి చింతకింది చంద్రశేఖర్, వార్డు సభ్యులు చిలుకూరి రాజు, నగునూరి రజిత, బొర్ర వంశీ, పోతరాజుల స్వప్న, దేవేందర్, తమ్మనవేణి నర్సయ్య, మాతంగి అంజయ్య,జక్కని నవ్య,సతీష్.మల్లమ్మ,వీవోఏలు నగునూరి మంజుల, ఓరుగంటి శారదరెడ్డి, ఎండీ బిస్మిల్లా తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు కరాటే అవసరం

### -మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్





**రాయికల్-మీడియా టుడే-మార్చి 9:**

ఆత్మరక్షణకు కరాటే అవసరమని మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ అన్నారు. దర్మపురిలో జరిగిన ది ఇంటర్నేషనల్ హుయాన్ చుంగ్ నింజాస్ మార్షల్ ఆర్ట్స్ డ్రాగన్ స్వార్డ్ కుంగ్ ఫు 5వ రాష్ట్ర స్థాయి కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో రాయికల్ పట్టణానికి చెందిన మాస్టర్ కనుక ప్రభాకర్ వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చి పతకాలు సాధించారు. కడకుంట్ల సాత్విక్, ముక్కెర శ్రీచందన, గంగాధరి హన్షీత్, కండ్లపల్లి శశాంక్ చందోలి ప్రణీత, పెరుమండ్ల విహారి, వేల్పుల సాత్విక్, యశోద సాహిత్య, పెరుమండ్ల విశ్వశ్రీ, ఇంద్రాల చైత్రిక, వేల్పుల ప్రహర్షిత, స్తంభం నిత్యలు పతకాలు సాధించగా సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వీరికి ప్రశంసపత్రాలతో పాటు పతకాలు అందజేశారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్ పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పుర్రె శ్రీధర్, నాయకులు తురగ శ్రీధర్, అడ్వకేట్ మచ్చ శేఖర్, బత్తిని నాగరాజు, కునారపు భూమేష్, వేముల రాము, హెడ్ కానిస్టేబుల్ అర్జున్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పేరుకుపోయిన చెత్తతో ప్రజల ఇబ్బందులు

### పశువుల రొచ్చుతో చెరువు నీరు కలుషితం

**మీడియా టుడే/మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర సర్కిల్ మార్చ్ 09**

ఓ పక్క పేరుకుపోయిన చెత్తతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోపక్క పశువుల రొచ్చుతో చెరువు నీరు కలుషితం అవుతుంది. ఇంత జరుగుతున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని కీసర డివిజన్ చీర్యాల గ్రేవ్ యార్డ్ ప్రక్కన నెల రోజులుగా చెత్త ను తొలగించకపోవడంతో చెత్త పేరుకు పోతుంది. ఈ చెత్తను తరలించడానికి ఎవరు ముందుకు రావడం లేదు. దీంతో చెత్త వల్ల దుర్గంధం వెదజల్లటంతో పాటు దోమలు వ్యాప్తి చెందడంతో అనేక ఇబ్బందులు పడుతున్నామని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. ఇదిలా ఉండగా చీర్యాల లక్ష్మినరసింహ స్వామి దేవాలయానికి వెళ్లే రోడ్డు ప్రక్కన ఉన్న పశువుల పాకలో పశువుల రొచ్చుతోపాటు పేడ కడిగిన నీరు శ్రీ లక్ష్మినరసింహ స్వామి దేవాలయం సమీపంలోఉన్న చెరువులోకి పోతుంది. దీంతో చెరువులో ఉన్న నీరు కలుషితమవుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో మున్సిపాలిటీ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకొని ప్రజల ఇబ్బందులను



తొలగించేవారు. ప్రస్తుతం జిహెచ్ఎంసిలో విలీనంతో అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఈ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకుని దోమల నివారణకు కృషి చేయాలని, చెరువులో నీటిని కలుషితం కాకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక

### కార్యక్రమంలో భాగంగా కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సూచన.

**శంషాబాద్ మీడియా టుడే ప్రతినిది.**

సోమవారం జిల్లాలోని శంషాబాద్ మున్సిపల్ పరిధిలో చేపట్టిన ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శంషాబాద్ లోని మున్సిపల్ కమ్యూనిటి హాల్ ను,బస్తి దవాఖాను సందర్శించి ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా అక్కడ చేపట్టిన పనులను పరిశీలించారు. బస్తీ దవాఖానకు వచ్చే వారికి అందిస్తున్న వైద్యం వివరాలు, మందుల వివరాలు డాక్టర్లను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. బస్తీ దవాఖానలో చేస్తున్న రక్త పరీక్షలు,అందిస్తున్న వైద్య సేవలు, మందుల గురించి దవాఖానకు వచ్చిన వారిని అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు నిర్వహించిన వివరాలు రిజిస్టర్ నందు నమోదు



చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రతగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ వరకు ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో 99 రోజుల పాటు కార్యచరణ అమలు చేయాలని, పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్లను పూర్తిగా పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ శాఖల అధికారులు వారి పరిధిలోని అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి కార్యాలయంలో ప్రజపాలన ప్రగతి ప్రణాళిక పనులు పక్కాగా అమలు చేయాలని,పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, ప్రతి కార్యాలయంలో అవసరమైన చోట ఏమైనా మరమ్మత్తులు,పెయింటింగ్ పనులు ఉంటే పూర్తి చేయాలని, ఎక్కడ ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. రోజు వారీగా సేకరించిన తడి, పొడి చెత్తను సెగ్రిగేషన్ కేంద్రాలకు తరలించాలని, నీటి నిల్వలు లేకుండా, దోమలు పెరగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. కలెక్టర్ వెంట శంషాబాద్ మున్సిపల్ జోనల్ కమిషనర్ చంద్రకళ,రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి,శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని లలితా దేవి,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ తహసిల్దార్ కార్యాలయాన్ని పర్యవేక్షించిన డిప్యూటీ కలెక్టర్ చంద్రారెడ్డి



**శంషాబాద్ మీడియా టుడే ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జోన్ కేంద్రంలోని మండల తహసీల్దార్ కార్యాలయాన్ని రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కలెక్టర్ చంద్రారెడ్డి సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 9 9రోజుల ప్రణాళికలో భాగం మండల రెవెన్యూ కార్యాలయానికి కొత్తగా పెయింట్ వేయించడం చిన్నచిన్న కరెంటు సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడం టాయిలెట్లు ఇతర సౌకర్యాలు మెరుగుపరచడం లాంటివి చేపట్టి డివిజన్లోని కార్యాలయాలన్నింటికీ పెయింటింగ్ చేస్తున్నట్టు తెలిపారు. కార్యాలయంలోని రికార్డు గదిని పరిశీలించి ఈ గదిని కూడా అవసరమైన రీతిలో ఆధునీకరించాలని ఎమ్మార్వో రవీందర్ దత్ని ఆదేశించారు కార్యాలయానికి వచ్చే ప్రజలు కార్యాలయాన్ని చూస్తే ముచ్చటపడేలా పరిశుభ్రత ఉట్టిపడేలా కనిపించాలి లని సూచించారు కార్యాలయానికి సంబంధించిన బోర్డు తో పాటు ప్రభుత్వ లోగోను స్పష్టంగా ప్రదర్శించాయి లాగా పెయింటింగ్ చేయాలని ప్రింటర్ను ఆదేశించారు కార్యాలయంలో నీటి కొరత ఉన్నందున బోరు వేయించి ఆ నీటి కొరతను తీర్చడానికి ప్రయత్నిస్తామని ఆయన చెప్పారు బైట్ :చంద్రారెడ్డి అడిషనల్ కలెక్టర్

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మీడియా టుడే: మార్చి 09:**
మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో వివిధ క్రీడలు, రక్షణ, పలు రంగాల్లో మహిళలు సాధించిన విజయాలను కీర్తిస్తూ చంద్రంపేటకు చెందిన వెల్ది రేఖ మూడు నెలల పాటు శ్రమించి రూపొందించిన నారీశక్తి చీరను కలెక్టర్ ఆవిష్కరించారు.అలాగే తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం(టీడీఎఫ్) ఆద్వర్యంలో వనిత చేయూత.. మహిళా సాధికారత కింద ముస్తాబాద్ మండలానికి చెందిన మహిళలకు కుట్టు శిక్షణ అందించి.. వారికి సర్టిఫికెట్లు, కుట్టు మెషిన్లు కలెక్టర్ చేతుల మీదుగా అపెరల్ పార్క్ లో అందజేచారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కుట్టు శిక్షణ పొందిన మహిళలు నేర్చుకున్న మెళకువలు ఉపాధి పొందడంలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థికంగా నిలదొక్కుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఆర్డీఓ గీత, చేనేత జౌళి శాఖ ఏడీ సంతోష్, టీడీఎఫ్ అధ్యక్షుడు మట్టా రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీడియా టుడే కథనానికి స్పందన

### -బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారిపై కేసు

**రాయికల్-మీడియా టుడే- మార్చి 9:**



రాయికల్ మండలం కుమ్మరి ఎల్లి మీదుగా పీడీఎఫ్ బియ్యం ను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిపై సోమవారం కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లై అధికారులు తెలిపారు. ఈ నెల 9న మీడియా టుడే లో ప్రచురితమైన "పిడిఎస్ బియ్యం పట్టివేతపై అయోమయం" అనే కథనానికి స్పందించిన జగిత్యాల, మెట్పల్లి సివిల్ సప్లై అధికారులు రాజేందర్ రావు, రాజేంద్ర ప్రసాద్ లు మంచిర్యాల హాజీపూర్ నుంచి నిజమాబాద్ తరలిస్తుండగా కుమ్మరిపెల్లి వద్ద పట్టుకుని పట్టణంలోని రేషన్ డిలర్ వద్ద డంప్ చేసిన 125.25కిలోల బియ్యాన్ని పంచనామా చేశారు. లారీ ఓనర్ సుధాకర్, డ్రైవర్ ఉస్మాన్ లపై కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

## ప్రజాపాలన కార్యక్రమాలపై అవగాహన

**రాయికల్-మీడియా టుడే-మార్చి 9:**



రాయికల్ పట్టణంలో ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం ప్రజా పాలన కార్యక్రమాలపై అవగాహన కొరకు 5కె రన్ నిర్వహించారు. పట్టణములోని శివాజీ విగ్రహం వద్ద మున్సిపల్ చైర్మన్ కట్కం రవీంధర్ జెండా ఊపి 5కె రన్ ని ప్రారంభించినారు. ఈ కార్యక్రమములో కమీషనర్ కీర్తి నాగరాజు, కౌన్సిలర్లు భుక్యా రాకేష్ నాయక్, పల్లికొండ గంగాధర్, పురె శ్రీధర్, ఏఎస్సై దేవేందర్, నాయకులు తురగ శ్రీధర్ రెడ్డి, మచ్చ శేఖర్, బత్తిని నాగరాజు, కునారపు భూమేష్, బత్తిని భూమయ్య, పట్టణ వాకర్స్, మెప్మా ఆర్పిలు, అంగన్వాడీలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యత పెంపొందించుకోవాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి తేళ్ల విజయ్ / మీడియా టుడే,మార్చి 9, 2026:**



నేటి పోటీ ప్రపంచంలో మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యత పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం మంచిర్యాల పట్టణంలోని ఐ టి ఐ ప్రాంగణంలోని ఎ టి సి కేంద్రంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ఐ టి ఐ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ లతో కలిసి ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా పూర్తి విద్యలో శిక్షణ అందించి ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా జిల్లాలోని మంచిర్యాల, నస్పూర్, మందమర్రి, జన్నారం ప్రాంతాలలో ఎ టి సి కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. వృత్తి విద్యలో నైపుణ్యత గల వారికి రాష్ట్రంలో, దేశంలోనే కాకుండా విదేశాలలో సైతం ఉపాధి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం జాబ్ మేళాలు నిర్వహించి అర్హత గల వారికి ఉద్యోగాలు అందించడం జరుగుతుందని, వృత్తి విద్య కోర్సులు నేర్చుకునే వారు సర్టిఫికెట్ కోసం కాకుండా నైపుణ్యత కోసం 100 శాతం హాజరు అవ్వాలని తెలిపారు. ప్రజా ప్రయోజనం కోసం ఉత్పత్తి ఉత్పాదకత సరిపడా అందించేందుకు జాబ్ మార్కెట్ లో ఎక్కువ డిమాండ్ ఉన్న కోర్సులను అందించడం జరుగుతుందని, నిరుద్యోగ యువత ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఎ టి సి కేంద్రాలలో టాటా సంస్థ వారు ఆర్థిక సహాయాన్ని అందించి విద్యార్థులకు అవసరమైన యంత్రాలు, పరికరాలను సమకూర్చడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరు విద్యతో పాటు వృత్తి నైపుణ్యత కలిగి ఉండాలని, షార్ట్ టర్మ్ కోర్సుల ద్వారా తక్కువ సమయంలో నేర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. వృత్తి విద్య శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఉపాధి అవకాశాలతో పాటు ఆసక్తి, అర్హత ఉన్నవారికి బ్యాంకు రుణాలు అందించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం 600 మంది అభ్యర్థులు వృత్తి విద్య నేర్చుకుంటున్నారని, వీరిలో 80 మంది విద్యార్థినుల కొరకు మూత్రశాలలు, ఇతర సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకుంటామని, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నూతన భవనం నిర్మించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లా కలెక్టర్ చొరవతో హాజీపూర్ మండలం రాపల్లి ప్రాంతంలో 6 కోట్ల రూపాయల వ్యయంతో అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్ అభ్యర్థుల కొరకు కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని, ఇందులో 100 మంది అభ్యర్థులకు వసతి కల్పించి 3 నెలల కోర్సు అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల ప్రాంతంలో ఐ.టి. పార్క్ మంజూరు అయిందని, పనులు వేగవంతం చేసి స్థానిక నిరుద్యోగ యువతకే కాకుండా బయటి ప్రాంతాల నుండి వచ్చే వారికి సైతం ఉపాధి అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నుండి ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వరకు అభివృద్ధి చెందామని, ఆధునిక సాంకేతికతను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ, మార్పులకు అనుగుణంగా మనల్ని మనం నవీకరించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగిం చుకుంటూ స్వయంకృషితో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు ఉచితఆటో ఏర్పాటు చేసిన తెలగ మల్ల రాంబాబు



**నేలకొండపల్లి మార్చి 9 మీడియా టుడే**

నేలకొండపల్లి మండల పరిధిలోని బోదుల బండ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనికి పోయే కూలీ లకు అదే గ్రామానికి చెందిన. ఎస్సి మాల కులానికి చెందిన జర్నలిస్టుతెలగమల రాంబాబు సోమవారం నుంచి ఉచితంగా ఆటోలు ఏర్పాటు చేశారు. పనికి పోయే కూలీలు దూర ప్రాంతం వెళ్లడం వలన అలసిపోతున్నారని. ఎండ తీవ్రత ను దృష్టిలో పెట్టుకొని రాంబాబు కూలీలు పనికి వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు ఉచితంగా ప్రయాణించే విధంగా ఆటో ఏర్పాటు చేశారు. దీంతో పనికి వెళ్లే కూలీలు పనికి రాను పోను ఉచితంగాఆటోప్రయాణించవచ్చు. ఉచిత ప్రయాణం ఏర్పాటు చేసిన రాంబాబును ఉపాధి హామీ కూలీలు అభినందిస్తున్నారు. రాంబాబు ప్రస్తుత హైదరాబాదులో విలేకరిగా పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పని చేసే కూలీలు ప్రతిరోజు దాదాపు రెండు కిలోమీటర్ల వరకు నడిచి వెళుతున్నారని. వారు చేసే పని పూర్తి అయ్యే సమయానికి ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని అందుకే ఈ ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు. మార్చి నెలలోనే ఎండ తీవ్రత ఎక్కువగా ఉందని ఇక ముందు కూడా ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకొని కూలీలకు ఎండాకాలం వరకు ఆటోలో ఉచితంగా ప్రయాణించే విధంగా ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు.

## ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దు

### కలెక్టర్ గరిమ అగ్రవాల్- 179 దరఖాస్తుల స్వీకరణ

**రాజన్న సిరిసిల్ల, జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే: మార్చి 09**
:ప్రజావాణి అర్జీలు పెండింగ్ లో పెట్టవద్దని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరి యంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజావాణికి మొత్తం 179 దరఖాస్తుల రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు అందజేసి.. వాటిని పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.రెవెన్యూ శాఖకు 53, గృహ నిర్మాణ శాఖకు 29, డీఆర్డీఓ - 20, సంక్షేమ శాఖకు - 14, జిల్లా పంచాయతీ కార్యాలయం, ఎండీ సెస్ - 12, ఉపాధి కల్పన శాఖ, వైద్య శాఖ, ఈఈ పీఆర్ కు చొప్పున- 04, పౌర సరఫరాల శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు మూడు చొప్పున - 03, విద్యా శాఖ, ఈఈ ఆర్ అండ్ బీ, నీటి పారుదల శాఖ, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, మిషన్ భగీరథకు రెండు చొప్పున, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, జిల్లా ప్రణాళిక అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ఎక్సైజు శాఖ, గిరిజన సంక్షేమ శాఖ, డీపీఆర్ఓ, పశు



సంవర్ధక శాఖ, ఎస్పీ కార్యాలయానికి ఒకటి చొప్పున వచ్చాయి.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహనలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### దేశానికి మహిళలే ఆయువు పట్టు రిజిస్ట్రార్ -సతీష్

### లింగ సమానత్వం కొరకు పోరాడాలి - డా.నయని వింజమూరి




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్: మీడియా టుడే, మార్చి 09 :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకుని శాతవాహన విశ్వవిద్యాలయంలో ఉమెన్స్ సెల్ ఉ జాతీయ సేవా పథకం సంయుక్తంగా ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మహిళా సెల్ సంచాలకులు డాక్టర్ నమ్రత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ నేటి ఆదర్శ మహిళలు కుటుంబ వ్యవస్థలో కీలక భాగస్వామిగా మారారని పురాణాల నుండి నేటి వరకు మహిళలకు ప్రత్యేక స్థానం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ అతివలు తలుచుకుంటే సాధ్యం కానిది లేదని




నేటి ఆధునిక రంగంలో మహిళా శక్తి అత్యున్నత శక్తిగా అవతరిం చిందని మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాలలో నిలుస్తున్నారని విశ్వవిద్యాలయంలో కూడా మహిళా విద్యార్థుల సంఖ్య చాలా ఎక్కువగా ఉందని మహిళల సహకారం లేనిది విశ్వవిద్యాలయ ముందుకు సాగడం లేదని మాట్లాడుతూ మహిళల సేవలను అభినందించారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్ నయనీ వింజమూరి మాట్లాడుతూ ఆధునిక సమాజంలో కూడా మహిళలపై జరుగుతున్న వేధింపులు, అఘాయిత్యాలను తీవ్రంగా ఖండించాలని, మహిళలు ఆత్మగౌరవానికి ప్రతీకలుగా చరిత్రలో చిరస్థాయిగా ఉన్న జీవితాలను ప్రతికలుగా తీసుకొని ముందుకు సాగాలని, లింగ సమానత్వం కొరకు పోరాడాలని, ఆధునిక మహిళ ఆకాశమే ఒక హద్దుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఓఎస్డి టు విసి డాక్టర్ హరికాంత్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన కొరకు ముందుకు రావాలని ఉపాధి అవకాశాలలో, అన్ని రంగాలలో మహిళ ఒక కీలకమైన శక్తిగా ఎదుగుతుందని తెలియజేస్తూ, నూతన ఆర్థిక శక్తిగా ఎదిగి కుటుంబ బాధ్యతలలో మగవారికి సమానంగా అండగా ఉండాలని పిలుపునిచ్చారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**రాయికల్-మీడియా టుడే-మార్చి 9:**
రాయికల్ మండలం ఉప్పుమడుగు కస్తూర్బా గాంధీ పాఠశాలలో స్నేహం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు దాసరి రాజగణేష్, మామిడిపెల్లి రమేష్, బొడగం రఘువిర్ రెడ్డిల సహకారశీతో పరీక్ష ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శోభారాణి, ట్రస్ట్ ఫౌండర్ సందెల విక్రమ్, సభ్యులు అన్వేష్, సునీల్, విజయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ద్వారకుంటలో గ్రామసభ



**కోదాడ మార్చి 09 (మీడియా టుడే)-:**
కోదాడ మండల పరిధిలో ద్వారకుంట గ్రామపంచాయతీలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా సోమవారం సర్పంచ్ పాలకి సురేష్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ మండల ఎంపీడీవో ఇస్సాకు హుస్సేన్, ఎంపీఓ రాంబాబు, పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ బాల్యవివాహాల నిర్మూలన బాలికల విద్య నైపుణ్యం మరియు ఉద్యోగ తరపున మహిళా సామాజిక ఆర్థిక సాధికారత స్వయం ఉపాధి వ్యక్తిగత పారిశుధ్యం ఆరోగ్యం పర్యావరణం గృహహింస నిర్మూలన వివిధ రంగాల్లో సాధించిన మహిళల గురించి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు నెంబర్లు, పంచాయతీ కార్యదర్శి, మహిళా సంఘాల అంగన్వాడి టీచర్లు ఆశ వర్కర్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## ఉత్తమ సేవకు గౌరవ డాక్టరేట్ పురస్కారం

**భీమారం , మార్చి 09:** మూడు దశాబ్దాలుగా ఉత్తమ సేవలు అందించినందుకు ఆ మహిళ కు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గౌరవ డాక్టరేట్ అవార్డు లభించింది. భీమారం మండల సూపర్ వైజర్ గా సేవలు అందిస్తున్న బాలె భాగ్యలక్ష్మి కి 2026 సంవత్సరం కు గాను లూసియానా యూనివర్సిటీ (అమెరికా)వారు సమాజంలో ఉత్తమ సేవలు అందిస్తున్న వారికి గౌరవ డాక్టరేట్ అవార్డు నుభాగ్యలక్ష్మి కి ప్రదానం చేశారు.గతంలో ఈమె రాయికల్ మండలంలో అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న సందర్భంలో చేసిన సేవలు గుర్తించి గౌరవ డాక్టరేట్ అవార్డును అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డిల్లీలో యూనివర్సిటీ అధికారుల చేతుల మీదుగా అందించారు.భాగ్యలక్ష్మి గతంలో అక్షర ఉజ్వల కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నందుకు ఉత్తమ వాలంటీర్ గా అప్పటి కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు అలాగే ఫారెస్ట్ డిపార్ట్మెంట్ లో సామాజిక కార్యకర్త గా పనిచేసిన సంధర్భంలో మహిళలను పొగ నిర్మూలన ,గోబర్ గ్యాస్ పై మరియు చెట్లు పెంపకం ప్ మహిళలను చైతన్యవంతం చేసినందుకు జిల్లా అధికారులు చేతుల మీదుగా బెస్ట్ ఫెసిలిటేటర్ అవార్డు,కుటుంబ నియంత్రణ కార్యక్రమంలో అధిక ఆపరేషన్లు చేయించి నందుకు అప్పటి కలెక్టర్ దేబ్రబ్రతకంఠ చేతుల మీదుగా నాలుగు అవార్డు లు అందుకున్నారు గ్రామీణ ప్రాంతాల్లో మహిళలను వివిధ రంగాలలో చైతన్యం చేసినందుకు బెస్ట్ మోటివేషన్ మరియు ఉత్తమ గాయని అవార్డు జగిత్యాల సబ్ కలెక్టర్ శశిభూషన్ చేతుల మీదుగా అందుకున్నారు

# ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి

### ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి

### నిరుపయోగ వస్తువులు, చెత్తాచెదారం తొలగించాలి - పెండింగ్ ఫైళ్లు పరిష్కరించాలి -కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ రిపోర్టర్. మీడియా టుడే: మార్చి 09:**
ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక లో 99 రోజుల కార్యక్రమాల అమలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ఆయా శాఖల అధికారులతో సోమవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడార ు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ప్రతి జిల్లా కార్యాలయం, సిరిసిల్ల, వేములవాడ, ఆయా ప్రాంతాల్లోని జిల్లా కార్యాలయాలు, మున్సిపల్, తహసీల్, ఎంపీడీఓ కార్యాలయాల్లో స్వచ్ఛత.. పరిశుభ్రత పనులు పక్కాగా చేయాలని, ఆయా శాఖల అధికారులు, మండల అధికారులు పెండింగ్ ఫైళ్లు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో నిరుపయోగ వస్తువులు, చెత్తాచెదారం ఉండకూడదని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ నూరేళ్ళ 'శ్వాస'

### అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారి సంతానం జమలారం, సుధాకర్,పద్మకుమారి



మీడియా టుడే ఖమ్మం బ్యూరో : మా అమ్మ ప్రతిభా పాటిల్ అంతప్రతిభావం తురాలు కాదు కానీ,'మదర్ థెరిస్సాలా కాకపోయినఎంతో కంత మమ కారాన్ని పంచగలదు.మా అమ్మకు మట్టి తప్ప,మణులు మాణిక్యాలు తెలియవు.వరి పంట తప్ప వజ్ర వైడూర్యాలు సంగతెరుగదుమాయమ్మకి అక్షరం తెలియదు గానిదాని విలువెంతో బాగా తెలుసు.ముంబాయి సెన్సెక్స్ అంటే తెలియదు గాని, కుటుంబ బడ్జెట్లో ఆరితేరింది మాయమ్మ అమ్మకు పచ్చని పంట పొలాలు తప్ప, పట్టణాల ఉసూలేదుకుంకుళ్ళు,నులక మంచాలు,గడి మంచెలు తప్ప,ఎసి కి ఎడబాటేఅమ్మకి ఆరోగ్యం గురించి తెలిసే గాని,ఆసుపత్రికి ఎప్పుడూ వెళ్ళ లేదుఅమ్మకు పార్టీ గుర్తులు తెలిసినంతగా నాయకుల గురించి తెలియదు.ఓటు వేయడం తప్ప, ఓటు విలువ తెలియదు.మా అమ్మకు హయ్ ! అనడం రాని మాయమ్మకు ఆప్యాయంగా మాట్లాడటం వెన్నతోపెట్టిన విద్యేకష్టాల్లో ధైర్యంనష్టాల్లో ప్రశాంతతనిండుకుండలా ఉండే మా అమ్మఎప్పటికీ మా అమ్మేఆర్థికంగా పేదలమే గాని,అమ్మ ప్రేమను పొందడంలోమా అంత ధనవంతులు లేరు.అవును,అమ్మకి ప్రేమను పంచడమే గానివాటర్థాలు తెల్వదుఅమ్మ అత్త పిచ్చమ్మ తప్పప్రియాంక చోప్రా పరిచయంలేదు.సమాజంలో వచ్చే సహజ సమస్యలు తెలుసు గానిటీవీలోని అసాధారణ సమస్యలు తెలియదు.అమ్మకి జీవించడం తప్ప,నటించడం తెలియదు. అమ్మకి మా అవసరాలు తెలుసుకోవడం తప్ప, ఆధ్యాత్మిక విషయాలు తెలియవుఅమ్మ భారంగా కాక బాధ్యతగా అడిగిన వన్నీ ఇస్తుంది. మా ఆశ అమ్మ ఐతే,అమ్మ ఆశ మా బంగారు భవిత.మా అమ్మ చిరు నవ్వుపచ్చని పైరంత ప్రసన్నంగా ఉంటుంది.మా అమ్మకీ స్వార్థం, తన బిడ్డల్ని నలుగురు చూడాలనినలుగురి కళ్ళు చూడరాదని.మా ఇల్లు ఐబీమాక్స్ లా అందంగా ఉండదు గాని,వేసవిలో చల్లగా, చలిలో వేడిగా"ధర్మ గడ్డి "కప్పుతో, పొగచూరిన వాసాలతోమట్టి తడికలతో ఇరుకులోనూభలే విశాలంగా ఉంటుంది.మాకు ఆస్తులు లేవు,కేవలం అమ్మనాన్నల ప్రేమానురాగాలు తప్ప.అనంత కోటి విశ్వంలోఅమ్మకు మించిన ఆస్తి ఏముంది?మా అమ్మ నూరేళ్ళ 'శ్వాస'మా అందరి 'ఆశ'.

## రెస్టారెంట్ షాపుల నిర్వహకుల పై కఠిన చర్యలు తీసుకోవాలి

**కరీంనగర్ జిల్లా జిల్లా స్టాప్ రిపోర్టర్. మీడియా టుడే : మార్చి 09:**
అనుమతి లేకుండా అక్రమంగా రెస్టారెంట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ,బెజ్జంకి ఎస్ఐ ఎన్నో సార్లు హెచ్చరించ్చిన. ఫలితం లేకుండా పోయింది బెజ్జంకి మండల కేంద్దంలో ఎస్ ఆర్ ఆర్. రెస్టారెంట్ లో ఎలాంటి పర్మిషన్ లేకుండా మద్యం సిటింగ్ పెట్టి మద్యం అమ్ముతూ ఒక కెఎఫ్ లైట్ బీరు 200 నుండి 210 రూపాయలు తీసుకుంటూ ఫుడ్ ఆర్డర్ ఇస్తే తాగండి లేకపోతే వెళ్ళిపొండి అనడంతో గుస గుసలు అడుచున్న వివిధ గ్రామాల ప్రజలు, ఎస్ ఆర్ ఆర్ రెస్టారెంట్ సిబ్బంది నాన్ వెజ్ ఫుడ్ ఆర్డర్ ఇస్తే తాగండి అని లేకపోతే గొడవకుదిగి త్రాగే వారిని కొట్టడం జరుగుచున్నది నీవు ఎవరికి చెప్పుకుంటావు చెప్పుకో అని నాన రకాల బూతులు తిడుతూ కాలర్ పట్టుకుని వెళ్లకొట్టడం జరుగుచున్నది నాన్ వెజ్ ఫుడ్ ఆర్డర్ ఇస్తే దుర్వాసన వస్తుంటే ఎందుకు వాసన వస్తుంది అని అడుగుతే తింటే తిను లేకుంటే బిల్ కట్టి పో అని నాన ఇబ్బందులు పెట్టుతూ డబ్బులు వసూలు చేస్తున్నారు ఇప్పటికైనా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, అబ్కారీ




శాఖ అధికారులు, ఫుడ్ ఇన్స్పెక్టర్ లు స్పందించి ఎస్ ఆర్ ఆర్, రెస్టారెంట్ యాజమాని పైన కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు

# శాతవాహనలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### దేశానికి మహిళలే ఆయువు పట్టు రిజిస్ట్రార్ -సతీష్

### లింగ సమానత్వం కొరకు పోరాడాలి - డా.నయని వింజమూరి




**కరీంనగర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ : మీడియా టుడే , మార్చి 09 :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్క రించుకుని శాతవాహన విశ్వవిద్యాలయంలో ఉమెన్స్ సెల్ ఠ జాతీయ సేవా పథకం సంయుక్తంగా ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. మహిళా సెల్ సంచాలకులు డాక్టర్ నమ్రత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ నేటి ఆదర్శ మహిళలు కుటుంబ వ్యవస్థలో కీలక భాగస్వామిగా మారారని పురాణాల నుండి నేటి వరకు మహిళలకు ప్రత్యేక స్థానం ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగాహాజరైన రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్ మాట్లాడుతూ అతివలు తలుచుకుంటే సాధ్యం కానిది లేదని నేటి ఆధునిక రంగంలో మహిళా శక్తి అత్యున్నత శక్తిగా అవతరించిందని మహిళలు పురుషులకు దీటుగా అన్ని రంగాలలో నిలుస్తున్నారని విశ్వవిద్యాలయంలో కూడా మహిళా విద్యార్థుల సంఖ్య చాలా ఎక్కువగా ఉందని మహిళల సహకారం లేనిది విశ్వవిద్యాలయ ముందుకు సాగడం లేదని మాట్లాడుతూ మహిళల సేవలను అభినందించారు. ప్రత్యేక అతిథిగా విచ్చేసిన గైనకాలజిస్ట్ డాక్టర్ నయనీ వింజమూరి మాట్లాడుతూ ఆధునిక సమాజంలో కూడా మహిళలపై జరుగుతున్న వేధింపులు, అఘాయిత్యాలను తీవ్రంగా ఖండించాలని, మహిళలు ఆత్మగౌరవానికి ప్రతీకలుగా చరిత్రలో చిరస్థాయిగా ఉన్న జీవితాలను ప్రతికలుగా తీసుకొని ముందుకు సాగాలని, లింగ సమానత్వం కొరకు పోరాడాలని, ఆధునిక మహిళ ఆకాశమే ఒక హద్దుగా ఎదగాలని ఆకాంక్షించారు.ఓఎస్డి టు విసి డాక్టర్ హరికాంత్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన కొరకు ముందుకు రావాలని ఉపాధి అవకాశాలలో, అన్ని రంగాలలో మహిళ ఒక కీలకమైన శక్తిగా ఎదుగుతుందని తెలియజేస్తూ, నూతన ఆర్థిక శక్తిగా ఎదిగి కుటుంబ బాధ్యతలలో మగవారికి తాము తీసిపోని విధంగా ముందుకు సాగుతున్నారని ఉద్ఘాటించారు.ఆర్ట్స్ అండ్ లా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి మాట్లాడుతూ మహిళలు ఉపాధి అవకాశాల కోసం అనువైన రంగాలను తయారు చేసుకోవాలని దేశానికి వెన్నెముకగా నిలవాలని నేటి మహిళలు ఆదర్శవంతమైన జీవితంతో ముందుకు సాగుతూ దేశ అభివృద్ధిలో కీలక భాగస్వాములుగా ఎదగాలని ఆకాంక్షించారు. జాతీయ సేవా పథకం సమన్వయకర్త డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ మహిళలు కుటుంబ బాధ్యతలు తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తూ ఒక తల్లిగా చెల్లిగా అక్కగా భార్యగా కుటుంబంలో అందరికీ చేదోడు వాదోడుగా నిలుస్తూ మహిళా శక్తి యొక్క అద్వితీయమైన భావనను ముందుకు తీసుకెళ్తున్నారని ఇదే విధమైన దీక్షతో మహిళలు ముందుకు సాగాలన్నారు. విద్యార్థినులు కూడా తమ పాటలతో మాటలతో మహిళా దినోత్సవ విశిష్టతను తెలియజేసారు. అనంతరం మహిళా అధ్యాపకులను బోధనేతర సిబ్బందిని నాలుగో తరగతి ఉద్యోగులను ఘనంగా సత్కరించి మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం పోగ్రామ్ అధికారులు డాక్టర్ తిరుపతి ప్రదీప్ రాజ్ పాల్గొనగా మహిళా అధ్యాపకులు ఆచార్య సుజాత శ్రీవాణి,హుమేర, రజిని, పావని, ప్రియా, అనూష, సావిత్రి బోధనేతర సిబ్బంది రాజేశ్వరి, మాధురి,స్వప్న, సంధ్య, విద్యార్థినిలు పాల్గొన్నారు

# రిజర్వేషన్లు ఇంకెంత కాలం


**- అనే వాళ్ళు మేల్కోండి**

**భారత దేశానికి రిజర్వేషన్లు, ఉచితాల కన్న యువశక్తి బలోపేతం, సహజ వనరుల వినియోగం, దేశ అభివృద్దే ముఖ్యం.**

**అందుకే యువశక్తికి కావాలి 'వృత్తి' భరోసా! - వ్యాసకర్త: డాక్టర్ నెప్రూా, రిటైర్డ్ మెడికల్ సూపరింటెండెంట్**






భారతదేశం నేడు ఒక విచిత్రమైన సంకట స్థితిలో ఉంది. ఒకవైపు ప్రపంచంలోనే అత్యధిక యువశక్తి కలిగిన దేశంగా గర్వపడుతున్నాం, మరోవైపు అదే యువత ఉపాధి లేక, దిశానిర్దేశం కరువై నిరాశ నిస్పృహల్లో కూరుకుపోవడం చూస్తున్నాం. గత 60 ఏళ్లుగా రాజకీయాలను, అధికార యంత్రాంగాన్ని అత్యంత దగ్గరగా గమనించిన వ్యక్తిగా.. నేటి విద్యావిధానం, ప్రభుత్వాల ప్రాధాన్యతలు యువతను ఏ తీరానికి చేరుస్తున్నాయో విశ్లేషించాల్సిన అవసరం ఉందని భావిస్తున్నాను.డిగ్రీల వెల్లువ.. ఉపాధి కరువుగత నాలుగు దశాబ్దాలుగా చదువుపై సామాన్యుల్లో మక్కువ పెరిగింది. వ్యవసాయం చేసుకునే తల్లిదండ్రులు సైతం తమ పిల్లలను బడికి పంపారు. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలే మేధావులను తయారు చేసే కర్మాగారాలుగా ఉండేవి. కానీ, క్రమంగా అక్కడ వసతులు తగ్గడం, ప్రైవేటు సంస్థల ఆర్భాటం పెరగడంతో విద్య ఒక ఖరీదైన వ్యాపారంగా మారింది. నేడు దేశంలో డిగ్రీలు, పీజీలు, పీహెచ్‌డీల సంఖ్య విపరీతంగా పెరిగింది కానీ, దానికి తగిన ఉపాధి అవకాశాలు మృగ్యమయ్యాయి. ఈ అసమతుల్యత వల్ల యువత విదేశాలకు వలస వెళ్తోంది. ఇక ఇక్కడే ఉండిపోయిన వారు అటు చదువుకున్న చదువుకు తగ్గ పని దొరకక, ఇటు తమ పూర్వీకుల వృత్తి అయిన వ్యవసాయం చేయలేక 'త్రిశంకు స్వర్గం'లో కొట్టుమిట్టాడుతున్నారు. ఇది వారిని పెడదోవ పట్టించడమే కాకుండా, ఆత్మహత్యల వంటి దారుణ నిర్ణయాలకు పురిగొల్పుతోంది.ప్రభుత్వాలు మాత్రం సహజ వనరుల వినియోగం అందులో యువత భాగస్వామ్యం కల్పించడం మరిచి, విభజించు పాలించు అనే సూత్రాన్ని పాటిస్తూ వస్తున్నాయి. దేశ అభివృద్ధి గురించి సరైన దిశలో ఆలోచించకుండా, అన్ని వర్గాల యువతను అభివృద్ధిలో భాగస్వామ్యం చేయకుండా, ఉన్న వనరులను దళారుల ద్వారా దుర్వినియోగం చేస్తూ, ప్రజలను మాత్రం రిజర్వేషన్ల మూలంగానే యువతకు ఉద్యోగాలు రావట్లేదని భ్రమ కల్పిస్తూ, తమ రాజకీయ అవసరాల కోసం ఆ కులాలనే ఓటు బ్యాంకులుగా మార్చేశాయి. గత 80 సంవత్సరాల నుండి రిజర్వేషన్ల పేరిట చట్టసభల ద్వారా కేటాయించిన డబ్బులు చిత్తశుద్ధితో వారి అభివృద్ధి కొరకు ఖర్చు చేసి ఉన్నట్లయితే ఇప్పటికీ ఆ కులాల్లో పేదరికం ఇంకా ఎందుకు తాండవిస్తుందో ఆలోచించాలి.సంస్కరణల బాట: ప్రాథమిక స్థాయి నుంచే..భవిష్యత్తు తరాలను కాపాడుకోవాలంటే మన విద్యావిధానం 'సర్జరీ'కి సిద్ధపడాలి. కులమతాలకు, ఆర్థిక స్థితిగతులకు అతీతంగా పుట్టిన ప్రతి బిడ్డకు సమాన విద్యావకాశాలు కల్పించాలి.హెల్త్ అండ్ ఎడ్యుకేషన్:అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేసి, ఆరు ఏళ్ల వరకు పిల్లల మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పర్యవేక్షించాలి. కుల మతాలకు అతీతంగా ఆవాస ప్రాంతాల నుండి ప్రాథమిక పాఠశాలలకు ప్రభుత్వ రవాణా సౌకర్యాలతో తరలించి ప్రతి బిడ్డను తరలించి 5వ తరగతి వరకు నాణ్యమైన చదువుతో పాటు పౌష్టికాహారాన్ని అందించాలి.అంగన్వాడి కేంద్రాలు ప్రాథమిక పాఠశాలలు ఒకే ఆవరణలో ఉండే విధంగా సౌకర్యాలు కల్పించాలి. అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రాథమిక పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన శిక్షణ ఇప్పించాలి. పల్లె దవఖానా వైద్యులు, అంగన్వాడి కేంద్రాల ఉపాధ్యాయులు, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్లు ఆ కేంద్రాలకు సమన్వయకర్తలుగా వ్యవహరించాలి. మండల స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, మండల విద్యాధికారి పర్యవేక్షణ అధికారులుగా వ్యవహరించి నిత్యము పిల్లల ఆరోగ్యం, వారి చదువు పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపాలి. ఈ విధంగా చేయడం వల్లపిల్లల్లో ఉండే అల్పబుద్ధి, దృష్టి లోపాలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి నయం చేయవచ్చు. ఆరోగ్యవంతుడైన విద్యార్థే రేపటి సమర్థవంతమైన పౌరుడు.రెసిడెన్షియల్ చదువు విధానమే రిజర్వేషన్ల పరిష్కారానికి మార్గం. ప్రస్తుతం ఉన్న సెకండరీ విద్యాలయాలను రెసిడెన్షియల్ విధానంలోకి మార్చాలి. ఆయా గ్రామాల ప్రాథమిక పాఠశాలలో చదివిన విద్యార్థులను ఈ రెసిడెన్షియల్ పాఠశాలల్లో చేర్పించి వారికి సరియైన విద్య, ఆరోగ్య రక్షణ కల్పించాలి.10వ తరగతి తర్వాత వృత్తి విద్యా విప్లవం: పదో తరగతి తర్వాత విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది పడాలి. ఇంటర్మీడియట్ పేరుతో కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, దానిని 'పాలిటెక్నిక్' స్థాయి వృత్తి విద్యతో అనుసంధానించాలి.ప్రతి విద్యార్థి రెండేళ్ల పాటు తమకు ఇష్టమైన ఒక వృత్తిలో (సాంకేతిక, వైద్య, నిర్వహణ రంగాల్లో) ప్రాక్టికల్ శిక్షణ పొందాలి.ఈ శిక్షణ పొందిన వారు ఉన్నత చదువులకు వెళ్లవచ్చు లేదా నేరుగా స్వయం ఉపాధిని ప్రారంభించవచ్చు.బ్యాంకుల ద్వారా యువతకు వడ్డీ లేని రుణాలు ఇప్పించాలి. ఆ వడ్డీ భారాన్ని ప్రభుత్వమే భరిస్తే బ్యాంకులు సురక్షితంగా ఉంటాయి, యువతకు భరోసా లభిస్తుంది.గ్రామమే అభివృద్ధి కేంద్రం కావాలి. కేవలం ఐటీ రంగమే కాకుండా వ్యవసాయం, కుటీర పరిశ్రమలను కూడా ఆధునీకరించాలి. గ్రామాల నుంచే పరిశ్రమలు ప్రారంభమయ్యేలా మౌలిక వసతులు కల్పించాలి. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఆధునిక యంత్రాలు అందించడంతో పాటు దళారీ వ్యవస్థ లేని మార్కెట్లను ప్రభుత్వం ఏర్పాటు చేయాలి.సంక్షేమ పథకాలు కేవలం వయోవృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు మాత్రమే పరిమితం కావాలి. యువశక్తిని ఉచితాల వైపు మళ్లించడం వల్ల దేశం నిర్వీర్యమవుతుంది. ప్రజాధనాన్ని ఉచిత పథకాలకు కాకుండా, యువతను పారిశ్రామికవేత్తలుగా మార్చే ఉత్పాదక రంగాలకు వెచ్చించాలి. అప్పుడే మనం 'అభివృద్ధి చెందుతున్న దేశం' అనే ముద్రను చెరిపేసి, ప్రపంచ శక్తిగా ఎదగగలం.పాలకులారా.. యువత గమ్యం తెలియక తచ్చాడుతోంది. వారి డిగ్రీ పట్టాలు లాకర్లలో మగ్గుతున్నాయి. ఈ పరిస్థితుల్లో మార్పు రాకపోతే మనం ఒక దేశంగా విఫలమైనట్లే. మేధస్సు వృధా కాకముందే మేల్కొందాం! ఆ తర్వాతే రిజర్వేషన్ల గురించి ఆలోచిద్దాం.

### దాని కొరకు మూడు మార్గాలను అన్వేషిద్దాం.

1) కులమతాలకు అతీతంగా ప్రతి బిడ్డను అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రాథమిక పాఠశాలల్లో పాలిటెక్నిక్ కాలేజీల్లో విద్య నేర్పించి, ఆ తర్వాత ప్రొఫెషనల్, మేనేజ్మెంట్, అకాడమిక్ కోర్సులు, పీహెచ్డీలు కల్పించి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలి. 2) ఇప్పటికే చదువులు పూర్తిచేసి ఉద్యోగ అన్వేషణలో ఉన్న యువతను కుల మతాలకు అతీతంగా తమ సాంకేతిక పరిజ్ఞానాన్ని బట్టి, వారిలో దాగి ఉన్న ప్రతిభను బయటికి తీసి వారికి ప్రత్యేకమైన శిక్షణ ఇప్పించాలి. 2) ప్రతి మండలంలో పాలిటెక్నిక్ కాలేజీలు ఏర్పాటు చేయాలి. వాటికి ఒక డైరెక్టర్ స్థాయి ఉద్యోగిని పర్యవేక్షణాధికారిగా నియమించాలి. వాటిల్లో ఇంజనీరింగ్, హెల్త్, అగ్రికల్చర్, హార్టికల్చర్, పౌల్ట్రీ, వెటర్నరీ, మేనేజ్మెంట్, అకాడమిక్ ఇంటర్మీడియట్ స్థాయి ఫీల్డ్ ప్రాక్టికల్ శిక్షణ కోర్సులు ఏర్పాటు చేయాలి. ప్రస్తుతము హైస్కూల్ విద్య పూర్తి చేసిన వారిని ఈ కేంద్రాల్లో చేర్పించి, ప్రాక్టికల్ ట్రైనింగ్ ద్వారా నేర్చుకున్న ఇంటర్మీడియట్ కోర్సు పత్రాలను వారికి అందించాలి. ఈ విధంగా శిక్షణ పొంది 18 ఏళ్లు నిండిన యువకులు, తమకిష్టమైన ప్రొఫెషనల్, జనరల్, మేనేజ్మెంట్ పై స్థాయి చదువులు నేర్చుకోవడానికి, వారి శిక్షణకు తగిన ఉద్యోగాలకు లేదా స్వయం ఉపాధి కొరకు అర్హులవుతారు. ప్రతిభకు ఆధారంగా వారిని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ద్వారా ఉద్యోగాలు కల్పించాలి. ప్రభుత్వాలే గ్యారంటీలుగా వ్యవహరించి బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాలు ఇప్పించి మిగిలిన వారిని స్వయం ఉపాధి వైపు మళ్లించాలి. విధంగా ప్రభుత్వాలు కులమతాలకు అతీతంగా యువశక్తిని దేశ అభివృద్ధి కొరకు వాడుకున్నట్లయితే, 30 నుంచి 40 సంవత్సరాల తర్వాత ఈ రిజర్వేషన్ల గురించి ఆలోచించే అవసరం ఉండదు. భారతదేశాన్ని కష్టాల్లో ఆదుకుందాం, మన సంపదను సమానంగా అనుభవిద్దాం

## రాజ్యసభలో తెలంగాణ సమస్యలు ప్రస్తావిస్తా: వేం నరేందర్ రెడ్డి

**- కాంగ్రెస్ తరపున రాజ్యసభకు ఏకగ్రీవ ఎన్నిక**

**- ధృవపత్రాలు అందజేసిన రిటర్నింగ్ అధికారి**

**పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన నరేందర్ రెడ్డి**



**హైదరాబాద్, 9 మార్చి**

తెలంగాణ సమస్యలను రాజ్యసభలో మరియు ఢిల్లీలో గట్టిగా వినిపిస్తానని రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి వారికి ధృవపత్రాలను అందజేశారు. ధృవపత్రం అందుకున్న అనంతరం వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యసభ సభ్యుడిగా అవకాశం కల్పించిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు రాష్ట్ర మంత్రులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. రాజ్యసభలో తెలంగాణ ప్రజల సమస్యలను బలంగా ప్రస్తావిస్తానని ఆయన తెలిపారు. రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి అంశాలు మరియు ప్రజల సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం అవసరమైన అంశాలపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చే విధంగా రాజ్యసభలో తన వాణిని వినిపిస్తానని వేం నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు.

## రెస్టారెంట్ షాపుల నిర్వహకుల పై కఠిన చర్యలు తీసుకోవాలి

**రాజన్న సిరిసిల్ల మార్చి 09:**




అనుమతి లేకుండా అక్రమంగా రెస్టారెంట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ,బెజ్జంకి ఎస్ఐ ఎన్నో సార్లు హెచ్చరించ్చిన. ఫలితం లేకుండా పోయింది బెజ్జంకి మండల కేంద్టంలో ఎస్ ఆర్ ఆర్. రెస్టారెంట్ లో ఎలాంటి పర్మిషన్ లేకుండా మద్యం సిటింగ్ పెట్టి మద్యం అమ్ముతూ ఒక కెఎఫ్ లైట్ బీరు 200 నుండి 210 రూపాయలు తీసుకుంటూ ఫుడ్ ఆర్డర్ ఇస్తే తాగండి లేకపోతే వెళ్ళిపొండి అనడంతో గుస గుసలు అడుచున్న వివిధ గ్రామాల ప్రజలు, ఎస్ ఆర్ ఆర్ రెస్టారెంట్ సిబ్బంది నాన్ వెజ్ ఫుడ్ ఆర్డర్ ఇస్తే తాగండి అని లేకపోతే గొడవకుదిగి త్రాగే వారిని కొట్టడం జరుగుచున్నది నీవు ఎవరికి చెప్పుకుంటావు చెప్పుకో అని నాన రకాల బూతులు తిడుతూ కాలర్ పట్టుకుని వెళ్లకొట్టడం జరుగుచున్నది నాన్ వెజ్ ఫుడ్ ఆర్డర్ ఇస్తే దుర్వాసన వస్తుంటే ఎందుకు వాసన వస్తుంది అని అడుగుతే తింటే తిను లేకుంటే బిల్ కట్టి పో అని నాన ఇబ్బందులు పెట్టుతూ డబ్బులు వసూలు చేస్తున్నారు ఇప్పటికైనా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, అబ్కారీ శాఖ అధికారులు, ఫుడ్ ఇన్స్పెక్టర్ లు స్పందించి ఎస్ ఆర్ ఆర్, రెస్టారెంట్ యాజమాని పైన కఠిన చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు

## చొప్పదండి లో వరంగల్ లయన్స్ క్లబ్ ద్వారా గొడుగులు, బ్లాంకెట్స్ పంపిణీ

**చొప్పదండి:మార్చి10**



చొప్పదండిపట్టణములోని వీధివ్యాపారులకు ,నవోదయవిద్యాలయలోని రోజువారి పనివారికి వరంగల్ ఓరుగల్లు లయన్స్ క్లబ్ తరపున అధ్యక్షుడు గోకా నాగేశ్వరరావు నీరజ దంపతులు ఉచితంగా బ్లాంకెట్స్, అంబరిల్లాల(నీడనిచ్చే గొడుగులు)లను సోమవారం పంపిణీ చేశారు.వారి మాతృమూర్తి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ..లయన్స్ క్లబ్ ద్వారా వారు ఉచిత సేవచేయడం అభినందనీయమని,ప్రతిఒక్కరుసేవాదృక్పథంలిగివుండాలన్నారు. ర్యక్రమంలో బోధన సిబ్బంది బి మహేందర్,అవంతి,తుఫాన్, జి.అరవింద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సెక్యులరిజానికి కేరాఫ్ కాంగ్రెస్ పార్టీ

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి -- రంజాన్ సందర్భంగా సూర్యాపేటలో ఇఫ్తార్ విందు**

**- ముస్లింల రక్షణ, సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని వ్యాఖ్య**

**- సూర్యాపేటలో ముస్లింల సమస్యలు పరిష్కరిస్తామని హామీ**

**సూర్యాపేట, 9 మార్చి :**

సెక్యులరిజానికి కేరాఫ్ చిరునామా కాంగ్రెస్ పార్టీనేనని రాష్ట్ర నీటిపారుదల మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు ముస్లింలకు అండగా నిలబడే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారతదేశంలో సర్వమతాలను సమానంగా చూసే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని తెలిపారు. ముస్లింల రక్షణతో పాటు వారి సంక్షేమం మరియు అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. లోక్‌సభలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరకు ముస్లింల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారని ఆయన అన్నారు. దేశంలో సెక్యులరిజానికి పెద్దపీట వేసింది కాంగ్రెస్ పార్టీనేనని మంత్రి స్పష్టం చేశారు. ముస్లింల అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేశాయని గుర్తుచేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఆనందంగా ఉందని తెలిపారు. సూర్యాపేటలో ముస్లింల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా మంత్రిగా ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఉత్తమ్ కుమార్ రెడ్డి హామీ ఇచ్చారు. నగరంలో షాధిఖాన, కమ్యూనిటీ హాల్, ఖబరస్తాన్ వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సర్వోత్తం రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మోరిశెట్టి నివేదితా లక్షాది, పిసిసి కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**- తమ్మడపల్లిలో పనుల పురోగతిపై సమీక్ష - ఉగాది నాటికి గృహ ప్రవేశం చేయాలని సూచన**

**- నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు**



**జనగామ, 9 మార్చి**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బచ్చన్నపేట మండలంలోని తమ్మడపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. నిర్మాణాల పురోగతిని స్వయంగా తెలుసుకుని పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో కలెక్టర్ మాట్లాడి ఇళ్ల నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఉగాది పండుగ నాటికి గృహ ప్రవేశం చేసుకునేలా పనులు పూర్తి చేయాలని వారికి సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇళ్ల నిర్మాణం నాణ్యతతో జరగాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, నిర్మాణాలు ఆలస్యం కాకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సురక్షిత నివాసం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని అధికారులు తెలిపారు. ఈ పథకం విజయవంతం కావడానికి అధికారులు మరియు లబ్ధిదారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.

# సిరిసిల్ల అభివృద్ధి నిధులు రద్దు చేయడం అన్యాయం: కేటీఆర్

**రూ.44 కోట్ల అభివృద్ధి పనులు నిలిపివేశారంటూ విమర్శ**

**ప్రజల ప్రయోజనాలకంటే రాజకీయాలు ముందుకు వచ్చాయని ఆరోపణ**

**మంచి పనులు రెట్టింపు చేయాలని ప్రభుత్వానికి సూచన**

**హైదరాబాద్, 9 మార్చి**

సిరిసిల్ల పట్టణ అభివృద్ధికి మంజూరు చేసిన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయడం అన్యాయమని బీఆర్ఎస్ నాయకుడు కేటీఆర్ విమర్శించారు. తాను మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో సిరిసిల్ల పట్టణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల కోసం రూ.44 కోట్లను మంజూరు చేశామని తెలిపారు. అయితే ఆ నిధులను ప్రస్తుత ప్రభుత్వం రద్దు చేయడం ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీపై ఉన్న రాజకీయ కోపంతో పాటు సిరిసిల్లపై కూడా అదే కోపాన్ని చూపుతూ అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేశారని ఆరోపించారు. ప్రజల మనసు గెలుచుకోవాలంటే ఇప్పటికే మంజూరు చేసిన నిధులను రద్దు చేయడం కాకుండా మరింతగా అభివృద్ధి పనులు చేపట్టాలని ఆయన సూచించారు.



తాను రూ.40 కోట్లు ఇస్తే ప్రభుత్వం రూ.80 కోట్లు ఇవ్వాలని, ఒక మంచి పని చేస్తే రెండు మంచి పనులు చేయాలని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను రాజకీయాలకు అతీతంగా కొనసాగించాలని కేటీఆర్ తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని, రాజకీయ విభేదాల కారణంగా అభివృద్ధి పనులను నిలిపివేయకూడదని ఆయన పేర్కొన్నారు.

# ఒలింపిక్స్ లక్ష్యంగా తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ

**అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా వసతులు ఏర్పాటు - గచ్చిబౌలి స్టేడియం పునరుద్ధరణకు ఆదేశాలు**

**పలు స్టేడియంల ఆధునీకరణపై సమీక్ష- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్, 9 మార్చి**

: ఒలింపిక్స్ లక్ష్యంగా తెలంగాణలో క్రీడాకారులకు అత్యుత్తమ శిక్షణ అందించేందుకు అన్ని సౌకర్యాలతో స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. రాష్ట్రం నుంచి అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచే క్రీడాకారులు ఎదగాలని, భవిష్యత్తులో ఒలింపిక్స్ మరియు కామన్‌వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యమిచ్చేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. క్రీడాశాఖకు సంబంధించిన అంశాలపై జరిగిన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి ఈ మేరకు అధికారులతో చర్చించారు. రాష్ట్రంలో ప్రతిపాదించిన యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీకి అంతర్జాతీయ ప్రమాణాల మైదానాలు, శిక్షణ సదుపాయాలు, వసతి గృహాలు వంటి అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యూనివర్సిటీ నిర్మాణానికి సంబంధించిన పలు నమూనా రూపకల్పనలను పరిశీలించి అధికారులు పలు సూచనలు అందించారు. గచ్చిబౌలి అవుట్‌డోర్ స్టేడియాన్ని పునరుద్ధరించడంతో పాటు అక్కడే ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ సముదాయం, హాస్టల్ భవనాలు, వివిధ క్రీడా మైదానాలు మరియు శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి తెలిపారు.



ఈ చర్యలతో రాష్ట్రంలో క్రీడా మౌలిక సదుపాయాలు మరింత బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. అలాగే నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్‌బీ స్టేడియం, సరూర్‌నగర్ స్టేడియంలను ఆధునీకరించి భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, క్రీడా ప్రాధికార సంస్థ అధ్యక్షుడు శివసేనారెడ్డి, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ జి. కిషోర్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో ఎస్ఐలు

**- ఎల్బీనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో ఘటన**

**- బాధితుడి ఫిర్యాదుతో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న అధికారులు**

**కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభం**

**హైదరాబాద్, 9 మార్చి**

హైదరాబాద్‌లో ఇద్దరు ఉప పరిశీలకులు లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఎల్బీనగర్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న బాబునాయక్, ప్రమోద్ అనే ఎస్ఐలు లక్ష రూపాయల లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వివరాల ప్రకారం ఒక నిందితుడికి నోటీసులు జారీ చేసే విషయంలో ఫిర్యాదుదారుడి నుంచి ఈ ఇద్దరు అధికారులు రూ.1 లక్ష లంచం డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. బాధితుడు దీనిపై అవినీతి నిరోధక శాఖను ఆశ్రయించడంతో అధికారులు పక్కా ప్రణాళికతో వల పన్ని ఎస్ఐలను పట్టుకున్నారు. బాధితుడు అందజేసిన సమాచారంతో ఏసీబీ అధికారులు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి లంచం స్వీకరిస్తున్న సమయంలో వారిని అదుపులోకి తీసుకున్నారు. ఘటనకు సంబంధించిన నగదును స్వాధీనం చేసుకుని విచారణ ప్రారంభించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి పూర్తి స్థాయి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ సేవల్లో అవినీతికి తావు ఉండదని, ఇటువంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీబీ అధికారులు స్పష్టం చేశారు.



# తిరుమలలో వెంకటేశ్వర స్వామిని దర్శించిన భట్టి విక్రమార్క

**కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు**

**నూతన దంపతులకు ఆశీస్సులు కోరిన భట్టి**

**రాష్ట్ర బడ్జెట్‌కు ముందు దేవుడి ఆశీర్వాదాలు కోరిన మంత్రి**



**తిరుమల, 9 మార్చి**

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కుటుంబ సభ్యులతో కలిసి తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ ప్రాంగణంలో కొంతసేపు గడిపి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా నూతన దంపతులు సూర్య విక్రమాదిత్య, సాక్షి దీర్ఘాయుష్షుతో సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ దర్శనం చేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. అలాగే రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని దేవుడిని ప్రార్థించినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌ను త్వరలో ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. సమగ్ర వృద్ధిని సాధిస్తూ తెలంగాణను ప్రపంచ స్థాయిలో పోటీ పడే రాష్ట్రంగా తీర్చిదిద్దాలని సంకల్పంతో దేవుడి ఆశీర్వాదాలు కోరినట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

**కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**- ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా శ్రమదానం**

**- తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని సూచన**

**- పట్టణ పరిశుభ్రతపై అధికారులకు ఆదేశాలు**



**సూర్యాపేట, 9 మార్చి**

సూర్యాపేట మున్సిపాలిటీలోని 30వ వార్డులో నిర్వహించిన ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వయంగా శ్రమదానం చేసి చెత్తను తొలగిస్తూ పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పట్టణ పరిశుభ్రతను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉండగలరని తెలిపారు. ఇంటి వద్ద చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి మున్సిపల్ కార్మికులకు అందించాలని ప్రజలకు సూచించారు. పరిశుభ్రతను కాపాడటం ద్వారా వ్యాధులను నివారించవచ్చని ఆయన అన్నారు. పట్టణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రతి వార్డులో పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు. అలాగే వార్డుల్లో డ్రైనేజీలు, రోడ్ల పరిశుభ్రతను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. పట్టణంలోని పారిశుధ్య సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజలకు శుభ్రమైన వాతావరణం కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో గంజాయి పట్టివేత

**- రూ.3.18 కోట్ల విలువైన మత్తు పదార్థం స్వాధీనం**

**- హనోయి నుంచి వచ్చిన ఇద్దరు ప్రయాణికుల అరెస్ట్ - కస్టమ్స్ అధికారుల అప్రమత్తతతో పట్టుబడిన స్మగ్లింగ్**



**హైదరాబాద్, 9 మార్చి**

హైదరాబాద్ శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా గంజాయిని కస్టమ్స్ అధికారులు పట్టుకున్నారు. ప్రత్యేక సమాచారంతో తనిఖీలు నిర్వహించిన అధికారులు ఇద్దరు ప్రయాణికుల వద్ద నుంచి రూ.3.18 కోట్ల విలువైన మత్తు పదార్థాన్ని స్వాధీనం చేసుకున్నారు. వివరాల ప్రకారం హనోయి నుంచి కౌలాలంపూర్ మార్గంగా ఎయిర్ ఆసియా విమానంలో హైదరాబాద్ చేరుకున్న ఇద్దరు ప్రయాణికులను కస్టమ్స్ అధికారులు అనుమానంతో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారి సామాన్లలో దాచిన గంజాయిని గుర్తించారు. మొత్తం 9.10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో దీని విలువ సుమారు రూ.3.18 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. ఈ ఘటనలో ఇద్దరు ప్రయాణికులను అరెస్ట్ చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కస్టమ్స్ అధికారులు వెల్లడించారు. మత్తు పదార్థాల అక్రమ రవాణాను అరికట్టేందుకు విమానాశ్రయంలో కఠిన చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.



### మాతృభాషంత స్వచ్ఛంగా
# మాట్లాడుతున్నా

తెలుగులో స్టార్‌డమ్‌ని అనుభవిస్తూ కూడా తెలుగు నేర్చుకోవాలనే సోయి ఉండదు కొందరు కథానాయికలకు. ప్రస్తుతం ఉన్న కథానాయికల్లో నిత్యామీనన్, సాయిపల్లవి, కీర్తిసురేశ్, రష్మిక మందన్న, అనుపమ పరమేశ్వరన్.. తదితర తారలు మాత్రం చక్కగా తెలుగు నేర్చుకొని, తమ పాత్రలకు తామే డబ్బింగ్ చెప్పుకుంటూ, ఆదరించిన భాషపై అభిమానం చూపిస్తున్నారు. ఇప్పుడు ఆ జాబితాలోకి సంయుక్త మీనన్ కూడా చేరింది. రీసెంట్‌గా ఓ పాడ్‌కాస్ట్‌లో ఆమె మాట్లాడిన తెలుగు అందరిని ఆకట్టుకుంది. ఆ క్లిప్‌లు నెట్టింట వైరల్‌గా మారాయి. 'తొలిరోజుల్లో నాకు అసలు తెలుగు రాదు. 'విరూపాక్ష' చేస్తున్న టైమ్‌లో తెలుగు నేర్చుకోవాలని ఫిక్సయ్యాను. నేర్పేందుకు ట్యూటర్లను పెట్టుకున్నాను. వారివల్లే ఇంత త్వరగా మాట్లాడగలుగుతున్నా. ప్రస్తుతం తెలుగు నా మాతృభాషలాగే మారిపోయింది. ఇకపై నా పాత్రలకు నేనే డబ్బింగ్ చెప్పుకుంటా' అంటూ గర్వంగా చెప్పుకొచ్చింది సంయుక్త మీనన్. భీమ్లానాయక్, బింబిసార, సార్, విరూపాక్ష, నారీనారీ నడుమ మురారి.. ఇలా ఆమె చేసిన సినిమాలన్నీ దాదాపు విజయాలే. ఆమె నటించిన స్వయంభు, స్లమ్‌డాగ్ చిత్రాలు త్వరలో విడుదల కానున్నాయి.

# విజేతలకు అభినందనలు



ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రతిష్టాత్మక గద్దర్ ఫిల్మ్ అవార్డుల్లో ఈటీవీ విన్ సత్తా చాటింది. ఈ సంస్థ నిర్మించిన చిత్రాలు ఏడు విభాగాల్లో అవార్డులను సొంతం చేసుకున్నాయి. రూరల్ తెలంగాణ ప్రేమకథ 'రాజు వెడ్స్ రాంబాయి' ఉత్తమ చిత్రంగా ఎంపిక కాగా, ఉత్తమ బాలల చిత్రంగా 'అనగనగా', ఉత్తమ ద్వితీయ లఘుచిత్రంగా 'మౌనమే నీ భాష', ఉత్తమ దర్శకుడిగా 'రాజు వెడ్స్ రాంబాయి' దర్శకుడు సాయిలు కంపాటి, బెస్ట్ డెబ్యూ డైరెక్టర్‌గా 'లిటిల్ హార్ట్స్' చిత్ర దర్శకుడు సాయిమార్తాండ్, బెస్ట్ మేల్ యాక్టర్‌గా 'రాజు వెడ్స్ రాంబాయి'లో అద్భుత నటన కనబరచిన చైతు జొన్నలగడ్డ, ఉత్తమ గాయకుడిగా అనురాగ్ కులకర్ణి(రాజు వెడ్స్ రాంబాయి) అవార్డులను గెలుచుకున్నారు.తెలంగాణ వార్తలు ఇన్ని పురస్కారాలు ఈటీవీ విన్‌కి వరించడం పట్ల సదరు సంస్థ ఆనందాన్ని వ్యక్తంచేస్తూ సోమవారం హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్‌ని నిర్వహించింది. ఆర్.నారాయణమూర్తి, తమ్మారెడ్డి భరద్వాజ్, ఈటీవీ విన్ ప్రతినిథులు సాయికృష్ణ, నితిన్ ఈ కార్యక్రమంలో పాల్గొని విజేతలకు అభినందనలు అందించారు. ఈ సందర్భంగా వారంతా ఈటీవీ విన్ విజయాలను కొనియాడారు. అవార్డులు గెలుచుకున్న చిత్రబృందాలన్నీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి.

# 20రోజులకు 150కోట్లు



ఫ్రాంచైజీల్లో తొలి పార్ట్‌కు 11వందలకోట్ల పైచిలుకు వసూళ్లు రావడం కేవలం 'కల్కి 2898ఏడీ' సినిమా విషయంలోనే జరిగింది. ప్రస్తుతం ఆ సినిమా సీక్వెల్‌కు సంబంధించిన షూటింగ్ హైదరాబాద్‌లో నిశ్శబ్దంగా జరుగుతున్నది. అశ్వథ్థామ, కలిపురుషుడు యాస్కిన్ పాత్రలపై కీలక యాక్షన్ సన్నివేశాలను దర్శకుడు నాగ్‌అశ్విన్ తెరకెక్కిస్తున్నారు. అశ్వథ్థామగా అమితాబ్, యాస్కిన్‌గా కమల్‌హాసన్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఎక్కడా బాడీ డబుల్స్‌ని ఉపయోగించకుండా వారు ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో నటిస్తున్నట్టు చిత్రబృందం చెబుతోంది. ఇదిలావుంటే.. కమల్‌హాసన్ ఫ్యామిలీ ఫ్రెండ్ అయిన నటుడు యోగిసేతు ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో 'కల్కి 2'లో కమల్ పాత్ర, పారితోషికం తదితర అంశాల గురించి ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ' 'కల్కి 2898ఏడీ'లో కమల్‌హాసన్ పాత్ర నిడివి చాలా తక్కువ. కానీ 'కల్కి 2'లో మాత్రం అందరికంటే ఆయన పాత్రే ఎక్కువగా ఉంటుంది. ఈ సినిమాకు 20 రోజుల కాల్షీట్స్‌కి గాను ఆయన 150కోట్లు పారితోషికంగా తీసుకున్నారు. దీంతో భారతదేశంలోనే అత్యధిక పారితోషికం అందుకున్న నటుడిగా కమల్‌హాసన్ అవతరించారు. రీసెంట్‌గా నిర్మాత సి.అశ్వనీదత్‌ని కమల్ సార్ నాకు పరిచయం చేశారు. నేను ఆయనకు ఈ విషయంపై కృతజ్ఞతలు తెలిపాను' అని యోగిసేతు అన్నారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

### అది కామెడీ కాదు..
# మూర్ఖత్వం

దళపతి విజయ్ విడాకుల వివాదం చల్లారకముందే.. విజయ్, త్రిష కలిసి ఓ వివాహ వేడుకకు హాజరు కావడం ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఈ వ్యవహారంపై ఎవరికి తోచినట్టు వాళ్లు సోషల్ మీడియాలో స్పందిస్తున్నారు. టాలీవుడ్ నటుడు పార్తిబన్ ఓ ఈవెంట్‌లో ఈ విషయంపై ప్రస్తావిస్తూ 'ఆమె కొన్ని రోజులు ఇంట్లోనే ఉండటం మంచిది. బయటకొస్తే ఎక్కడలేని సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది' అన్నారు. ఈ వ్యాఖ్యలపై త్రిష తన సోషల్ మీడియా ద్వారా పరోక్షంగా స్పందిస్తూ.. 'చేతిలో మైక్ ఉంది కదా అని ఏదిపడితే అది మాట్లాడితే కామెడీ అవ్వదు. మూర్ఖత్వం అవుతుంది..' అంటూ కౌంటరిచ్చింది. దాంతో గతుక్కుమన్న పార్తిబన్ వెంటనే మరో పోస్ట్ పెట్టారు. 'ఈ విషయంలో నేను మాట్లాడింది తప్పుగా అర్థం చేసుకున్నారు. ఇప్పుడు నాకు పశ్చాత్తాపపడటం తప్ప మరో మార్గం లేదు' అని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. వీరిద్దరి స్టేట్మెంట్లు ప్రస్తుతం తమిళనాట వైరల్‌గా మారాయి.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103